



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 8, అక్టోబర్ 2026 16 పేజీలు

మెట్‌పల్లిలో పేకాట జోరు

2 లో

పేకాట వ్యసనంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు?

ఇండ్ల స్థలాలు, ఆస్తులు, నగలు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు

రహస్య స్థావరాలపై పోలీసుల నిఘా ఏది?

అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి డివిజన్ పరిధిలోనీ మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండలంలో.. పేకాట జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంతో పాటు శివారు ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పేకాటలో భారీ మొత్తాల్లో నగదు చేతులు మారుతున్నట్లు పలువురు చెబుతున్నారు. పోలీసుల కంటపడకుండా ఇళ్లు, ఫామ్‌హౌస్‌లు, శివారు ప్రాంతాలు, ఇతర ఏకాంత ప్రదేశాలను పేకాట నిర్వాహకులు ఎంచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముందస్తు సమాచారం అందుకున్న వారికి మాత్రమే ఆట స్థలాల వివరాలు చేరుతున్నాయని, పరిచయాలు ఉన్నవారినే అనుమతిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఒక్కో ఆటలో వేల నుంచి లక్షల రూపాయల వరకు డబ్బులు చేతులు మారుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.



ఓట్, సీట్ చోరీ పేటెంట్స్ కాంగ్రెస్‌దే..!

5లో

కరీంనగర్, ప్రభాతవార్త : ఓట్ చోరీ, సీట్ చోరీ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ కే ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో మొట్ట మొదటి ఓట్, సీట్ చోరీకి పాల్పడిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని చెప్పారు. 1946లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటీష్ పాలకులు కాంగ్రెస్ కోరిన సమయంలో దేశంలోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలన్నీ తొలి ప్రధాని అభ్యర్థిగా పటేల్ పేరు ప్రతిపాదిస్తూ ఓట్లేస్తే..ఒక్క పీసీసీ మద్దతు కూడా నెహ్రూను ప్రధాని చేసిన ఘనత

మొట్టమొదటి ఓటు, సీటు చోరీకి తెరలేపింది కాంగ్రెస్సే.

పెద్ద ఎత్తున భోగస్ ఓట్లున్నాయని కాంగ్రెస్ చెప్పింది కదా.

జా...నేశ్ కుమార్ తప్పు చేస్తే కోర్టులో తేల్చుకోండి.

ఓట్, సీట్ చోరీ చేయాల్సిన కర్మ మోదీకి లేనేలేదు

.6 గ్యారంటీలపై పోరాడే దమ్ము బీఆర్ఎస్ కు లేదు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలున్నాయి.

పార్టీ ఏ బాధ్యత అప్పగించినా కార్యకర్తగా పనిచేస్తా.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి.సంజయ్.

కాంగ్రెస్ దేనని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీకి ఓట్, సీట్ చోరీకి పాల్పడాల్సిన కర్మ లేనేలేదన్నారు. ఆయనకు కుటంబమే లేదని, బ్యాంకు బ్యాలెన్స్, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు అవసరమే లేదన్నారు. ప్రధాని పదవి నుండి దిగిపోయిన వెంటనే జబ్బకు సంచి తగిలించుకుని సామాన్యుడిలా ప్రజా సేవలో తరించే మహనీయుడు మోదీ అని అభివర్ణించారు.

అష్టదిగ్బంధన వ్యూహం...! మోనోపలి కోసం జిమ్మిక్కులు..?



2లో

కళ్ళు జాగ్రత్త... చూపు భద్రం!

2 లో



నేడే ప్రపంచ కంటి చూపు దినోత్సవం

చిన్న వయసులోనే కంటి సమస్యలు

మొబైల్, కంప్యూటర్‌లతో కళ్లపై ఒత్తిడి

మధుమేహం, బీపీతో చూపుపై ప్రభావం

సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రజలు

సకాలంలో గుర్తిస్తే సమస్యలకు చెక్

కంటి చూపు పరిరక్షణ మన చేతుల్లోనే

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: మనిషి చుట్టూ ఉన్న ప్రపం చాన్ని ఆస్వాదించడానికి చూపు అత్యంత కీలకం. ప్రకృతి అందాల నుంచి మనకు ఇష్టమైన వ్యక్తుల ముఖాలను చూసే వరకు ప్రతి అనుభూతిలో కళ్ల పాత్ర ప్రత్యేకమైనది. ఆధునిక జీవనశైలి, పెరుగుతున్న స్క్రీన్ వినియోగం, మధుమేహం, రక్తపోటు, వయసుతో వచ్చే మార్పులు, కంటి సంరక్షణపై అవగాహన లేకపో వడం వంటి కారణాలతో అనేక మంది కంటి సమస్య లను ఎదుర్కొంటున్నారు.

కళ్ళు జాగ్రత్త... చూపు భద్రం!

నేడే ప్రపంచ కంటి చూపు దినోత్సవం

చిన్న వయసులోనే కంటి సమస్యలు

మొబైల్, కంప్యూటర్‌లతో కళ్లపై ఒత్తిడి

మధుమేహం, బీపీతో చూపుపై ప్రభావం

సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రజలు

సకాలంలో గుర్తిస్తే కంటి సమస్యలకు చెక్

కంటి చూపు పరిరక్షణ మన చేతుల్లోనే

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: మనిషి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఆస్వాదించడానికి చూపు అత్యం ంత కీలకం. ప్రకృతి అందాల నుంచి మనకు ఇష్టమైన వ్యక్తుల ముఖాలను చూసే వరకు ప్రతి అనుభూతిలో కళ్ల పాత్ర ప్రత్యేకమైనది. ఆధునిక జీవనశైలి, పెరుగుతున్న స్క్రీన్ వినియోగం, మధుమేహం, రక్తపోటు, వయసుతో వచ్చే మార్పులు, కంటి సంరక్షణపై అవగాహన లేకపో వడం వంటి కారణాలతో అనేక మంది కంటి సమస్య లను ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ గురువారం ప్రపంచ కంటి చూపు (దృష్టి) దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది.

చిన్న వయసులోనే చూపు సమస్యలు

ఒకప్పుడు వయసు పెరిగిన తర్వాత మాత్రమే కనిపించే అనేక కంటి సమస్యలు ఇప్పుడు చిన్న వయసులోనే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పిల్లలు, యువతలో మొబైల్ ఫోన్ లు, ట్యాబ్‌లు, కంప్యూటర్ లు, టీవీల వినియోగం పెరగడంతో కంటి అలసట, పొడిబారడం, తలనొప్పి, దూరం సరిగా కనిపించకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పిల్లలు బోర్డ్ పై అక్షరాలు సరిగా కనిపించకపోవడం, పుస్తకాన్ని కళ్లకు దగ్గరగా పెట్టుకుని చదవడం, కళ్లను తరచూ నులుముకోవడం, టీవీ లేదా మొబైల్‌కు దగ్గరగా కూర్చోవడం వంటి లక్షణాలను తల్లిదండ్రులు గమనించాలి.

మొబైల్, కంప్యూటర్‌లతో కళ్లపై ఒత్తిడి.....

డిజిటల్ పరికరాల వినియోగం ఆధునిక జీవితంలో తప్పనిసరిగా మారింది. ఎక్కువసేపు స్క్రీన్‌ను చూస్తూ ఉండటం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. స్క్రీన్ చూస్తున్నప్పుడు రెప్పలు తక్కువగా కొట్టడం వల్ల కళ్లలో పొడిబారడం, మంట, ఇరిటేషన్, తాత్కాలికంగా చూపు మసకబారడం వంటి సమస్యలు రావచ్చు. అందువల్ల ఎక్కువసేపు స్క్రీన్ వినియోగించే వారు మధ్యమధ్యలో విరామం తీసుకోవడం, తగిన వెలుతురులో పని చేయడం, స్క్రీన్‌ను కళ్లకు సరైన దూరంలో ఉంచడం వంటి జాగ్రత్తలు పాటించాలి.

మధుమేహం, బీపీతో చూపుపై ప్రభావం

మధుమేహం కేవలం రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేసే వ్యాధి మాత్రమే కాదు. దీర్ఘకాలంలో కళ్లలోని సూక్ష్మ రక్తనాళాలను దెబ్బతీసి చూపుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. డయాబెటిక్ రెటినోపతి వంటి సమస్యలు ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందవచ్చు. అందుకే మధుమేహం ఉన్నవారు చూపు బాగానే ఉందని భావించి కంటి పరీక్షలను వాయిదా వేయకుండా వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం కీలకం. అధిక రక్తపోటు కూడా కళ్లపై ప్రభావం చూపవచ్చు. రక్తపోటు నియంత్రణలో లేకపోతే కంటి వెనుక భాగంలోని రక్తనాళాల్లో మార్పులు సంభవించే అవకాశం ఉంటుంది. కాబట్టి బీపీ, షుగర్ ఉన్నవారు కంటి ఆరోగ్యాన్ని కూడా తమ సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా పరిగణించాలి. సమస్య ఉంటే డాక్టర్ ల సూచనల మేరకు మందులు కళ్లద్దాలు వాడడంవల్ల సమస్యను నివారించవచ్చు

కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రజలు

వయసు పెరిగే కొద్దీ మోతెబిందు సమస్య సాధారణంగా కనిపిస్తుంది. చూపు మసకబారడం, రాత్రివేళ చూడటంలో ఇబ్బంది, వెలుతురు చుట్టూ మెరుపులు కనిపించడం వంటి లక్షణాలు ఉండవచ్చు. గ్లూకోమాను తరచుగా ఖిసైలెంట్ థీఫ్ ఆఫ్ సైట్ఖిగా పేర్కొంటారు. ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు లేకపోవచ్చు. వ్యాధి గుర్తించకుండా కొనసాగితే చూపు నాడి దెబ్బతినే ప్రమాదం ఉంది. అందువల్ల వయసు పెరిగినవారు, కుటుంబంలో గ్లూకోమా వారసత్వ నేపథ్యం ఉన్నవారు వైద్యుల సలహాతో కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరం.

సకాలంలో గుర్తిస్తే కంటి సమస్యలకు చెక్

కంటి పరీక్ష అంటే కళ్లజోడు పవర్ తెలుసుకోవడం మాత్రమే కాదు. కంటి ఒత్తిడి, రెటినా, ఆప్టిక్ నర్వ్, మోతెబిందు, గ్లూకోమా, డయాబెటిక్ కంటి సమస్యలు తదితర అంశాలను కూడా నేత్ర వైద్యులు పరిశీలించవచ్చు. చూపులో స్పష్టమైన మార్పు కనిపించే వరకు వేచి ఉండటం కంటే, వయసు, ఆరోగ్య పరిస్థితులను బట్టి క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం మంచిది. ఇప్పుడున్న జీవన విధానానికి సంవత్సరానికి ఒకసారి ప్రతి వ్యక్తి కంటి పరీక్షలు చేసుకోవడం ఉత్తమం.

కంటి చూపు రక్షణ మన చేతుల్లోనే.....

కళ్లకు అవసరమైన విశ్రాంతి ఇవ్వడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, మధుమేహం, రక్తపోటును నియంత్రణలో ఉంచడం, వైద్యుల సూచన లేకుండా కంటి చుక్కలు వాడకపోవడం, కంటి గాయాలను నిర్లక్ష్యం చేయకపోవడం, అవ సరమై నప్పుడు రక్షణ కళ్లద్దాలు ఉపయోగించడం వంటి సాధారణ జాగ్రత్తలు కంటి ఆరోగ్యానికి దోహదపడతాయి. కళ్లకు సమస్య వచ్చిన తర్వాత చికిత్స కోసం పరుగులు పెట్టడం కంటే, సమస్య రాకముందే కళ్లను కాపాడుకోవడమే మేలు. చూపు విలువ తెలిసేది అది కోల్పోయిన తర్వాత కాదు, చూపు ఉన్నప్పుడు, కళ్ళను కాపాడుకున్నప్పుడు.

అష్టదిగ్బంధన వ్యూహం...!

మోనోపలి కోసం జిమ్మిక్కులు..?

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: అభివృద్ధిలో తారాజువ్వలా దూసుకెళ్తూ, ఐఏఎస్ అధికారుల నీడలో అద్భుతంగా ఉన్న కరీంనగర్ కార్పొరేషన్ లో జరుగుతున్న అసాధారణ వ్యవహారాలు సాధారణ నగరవాసిని కూడా ఉలిక్కిపడేలా చేస్తుందటంలో ఎలాంటి అతిశయోక్తి లేదేమో... కేవలం స్వార్థం అనే మహమ్మారిని తృప్తి పరిచేందుకు కొందరు నాయకులు అధికారులు కలిసి రచించిన అష్టదిగ్బంధన వ్యూహం మొదలైందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. వ్యూహ ప్రతి వ్యూహాల్లో ఆరితేరిన ఉద్దండులు తెరవెనక పావులు కదుపుతుండగా సాటి అధికారులను బలి పశువులుగా చేసేలా చేస్తున్న కొందరు అవినీతి అధికారుల వ్యవహారంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం... అష్టదిగ్బంధన వ్యూహం నగరాన్ని అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు రచించి, వాటి అమలుకు వందల కోట్ల రూపాయలు వచ్చే తరుణంలో ఆమ్యామ్యాల మత్తులో కూరుకుపోయిన కొందరు అధికారులు నాయకులు కలిసి రచించిన అష్టదిగ్బంధన వ్యూహం విస్మయపరిచేలా ఉందని తెలుస్తుంది. అందుకు అనుగుణంగా ముందస్తుగానే ప్రణాళికలు రచించి తమకు అనుకూలంగా ఉండే అధికారులను అనువైన స్థానాలకు రప్పించుకున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. కార్పొరేషన్ లో ఉన్న అన్ని శాఖల్లో నిత్యం ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించే నాలుగు ముఖ్యమైన శాఖల్లో తమ పట్టు బిగించేందుకు పూర్తి స్థాయిలో నాయకులు, అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారని తెలుస్తుంది. అయితే కొందరు అధికారులు అవినీతికి వ్యతిరేకంగా తమ గళం వినిపించే అవకాశం ఉండడంతో వారిని సాగనంపేందుకు రంగం సిద్ధమైనట్టు, అందులో భాగంగానే కొందరినీ సాగనంపినట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మోనోపలికి రంగం సిద్ధం వివిధ శాఖలో అనుభవం ఉన్న అధికారులను తమకు అనుకూలంగా ఉన్న స్థానాల్లో కూర్చోబెట్టి పూర్తిస్థాయిలో పట్టు పెంచుకునేందుకు కొందరు అధికారులే ప్రజా ప్రతినిధుల అండతో చివరి అంకానికి చేరుకున్నట్టు విశ్వసినియవర్గాల సమాచారం. అందులో భాగంగానే రాజు లాగా మోనోపలి చేసి, అందరికీ భాగం పంచే అధికారుల కోసం ఇంకా వేట కొనసాగుతున్నట్టు గుసగుసలు వినబడుతున్నాయి. అయితే ఇప్పటికి ఉన్న సమాచారం ప్రకారం దాదాపు 40 నుండి 50 మంది ప్రజాప్రతినిధులు, అందుకు సహకరించే అధికారులు కలిసి రచిస్తున్న అష్టదిగ్బంధన వ్యూహంలో ఆఖరి అంకంలో బలయ్యేది మాత్రం ఓ అత్యున్నత స్థాయి అధికారే అనేది విశ్వసనీయంగా తెలుస్తుంది. సదరు వ్యూహం అసలు రూపకర్తలు ఎవరు అనే విషయం మరికొద్ది రోజుల్లో బయటపడనున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తుంది.

కరీంనగర్‌లో ఘనంగా బిజెపి సంకల్ప సభ

సేవా జ్యోతి కార్యక్రమం.

కరీంనగర్, ప్రభాతవార్త : ప్రధాని మోదీ జన్మ దినోత్సవము, సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలోకరీంనగర్ లో ఖిసంకల్ప సభఖి ఖిసేవా జ్యోతిఖి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రోగ్రాంలో భాగంగా ముందుగా కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుండి హౌసింగ్ బోర్డ్ చౌరస్తా వరకు బీజేపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తా వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్క్రీన్ ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ల సందేశాన్ని వర్చువల్ బీజేపీ శ్రేణులు ఆసక్తిగా వీక్షించారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై ప్రధాని మోడీ చేసిన సూచనలను పార్టీ శ్రేణులు ఆలకించారు. ఖివికసిత్ భారత్ఖి లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి , డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ బిజెపి ఇన్చార్జి , రాష్ట్ర నాయకులు శాంతికుమార్ , మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, వివిధ మోర్చాల అధ్యక్షులు సంఘ నరేష్ , నిర్మల రెడ్డి , శ్రీనివాస్ నాయక్ , బత్తుల లక్ష్మీనారాయణ , ఆకుల రాజేందర్ , మోతే గంగారెడ్డి లతోపాటు కార్పొరేటర్లు , జోన్, మండల అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మెట్‌పల్లి డివిజన్‌లో జోరుగా పేకాట..!

పేకాట వ్యసనంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు?

ఇండ్ల స్థలాలు, ఆస్తులు, నగలు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు

రహస్య స్థావరాలపై పోలీసుల నిఘా ఏది?

అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి డివిజన్ పరిధిలోనీ మల్లాపూర్, ఇబ్రాహింపట్నం, మెట్ పల్లి మండలంలో.. పేకాట జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంతో పాటు శివారు ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పేకాటలో భారీ మొత్తాల్లో నగదు చేతులు మారుతున్నట్లు పలువురు చెబుతున్నారు.

రహస్య ప్రాంతాల్లో ఆటలు..

పోలీసుల కంటపడకుండా ఇళ్లు, ఫామ్‌హౌస్‌లు, శివారు ప్రాంతాలు, ఇతర ఏకాంత ప్రదేశాలను పేకాట నిర్వాహకులు ఎంచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముందస్తు సమాచారం అందుకున్న వారికి మాత్రమే ఆట స్థలాల వివరాలు చేరుతున్నాయని, పరిచయాలు ఉన్నవారినే అనుమతిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఒక్కో ఆటలో వేల నుంచి లక్షల రూపాయల వరకు డబ్బులు చేతులు మారుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

పేకాటకు బానిసవుతున్నారనే ఆరోపణలు

ఒకప్పుడు సరదాగా ప్రారంభించిన పేకాట కొందరికి వ్యసనంగా మారుతున్న పరిస్థితి కనిపిస్తోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేకాటలో డబ్బులు పోగొట్టుకున్న తర్వాత వాటిని తిరిగి గెలుచుకోవాలనే ఉద్దేశంతో మరింత డబ్బు పెట్టడం.. చివరకు అప్పుల పాలవడం జరుగుతోందని చెబుతున్నారు.కొంతమంది రాజకీయ నాయకులు, ప్రజా జీవితంలో ఉన్న ప్రముఖులు సైతం పేకాటకు హాజరవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల నుంచి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు.

ఆస్తులు అమ్ముకునే పరిస్థితి?

పేకాట వ్యసనం కారణంగా కొన్ని కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. పేకాటలో నష్టపోయిన డబ్బును పూడ్చుకునేందుకు కొందరు ఇంటి స్థలాలు, భూములు విక్రయించడం, విలువైన వస్తువులను తాకట్టు పెట్టడం, కుటుంబ సభ్యుల నగలు ఉపయోగించడం వంటి పరిస్థితులకు వెళ్లారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇలాంటి ఘటనలు నిజమైతే వాటి ప్రభావం ఒక్క వ్యక్తికే పరిమితం కాకుండా మొత్తం కుటుంబంపై పడుతుందని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతినడంతో పాటు భార్యాభర్తల మధ్య గొడవలు, అప్పుల ఒత్తిడి, మానసిక ఆందోళన వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

అప్పులు.. ఆపై ఒత్తిళ్లు

పేకాటలో నష్టపోయిన డబ్బును భర్తీ చేసేందుకు కొందరు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అప్పులు తీర్చలేక మరింత అప్పు చేయడం.. ఆ డబ్బును మళ్లీ పేకాటలో పెట్టడం వంటి చక్రంలో చిక్కుకుంటున్నారని స్థానికులు అంటున్నారు.ఈ పరిణామాలు కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీస్తున్నాయని, పేకాటను కేవలం వినోదంగా చూడకుండా సామాజిక సమస్యగా గుర్తించి అరికట్టాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

చోద్యం చూస్తున్నారా?

డివిజన్ పరిధిలో పేకాటపై ఎప్పటికప్పుడు సమాచారం అందుతున్నప్పటికీ సంబంధిత పోలీసులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి...! అప్పుడప్పుడు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ.. పేకాట నిర్వాహకులు మళ్లీ తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.పేకాట స్థావరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా పేకాటకు యువత ఆకర్షితులు కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

జిల్లా అధికారుల దృష్టి సారించాలి

మెట్‌పల్లి డివిజన్‌లో పేకాటపై వస్తున్న ఆరోపణలపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని, నిర్వాహకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అలాగే పేకాటలో పాల్గొంటున్న వారిపై మాత్రమే కాకుండా, స్థావరాలు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పేకాట వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పేకాట నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక కార్యాచరణ చేపడతారా? లేక అప్పుడప్పుడు దాడులతోనే సరిపెడతారా? అనేది వేచి చూడాల్సి ఉంది.

చెరుకు గణేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్

12 నుంచి పోటీలు..

విజేతకు రూ.15 వేలు, రన్నరప్‌కు రూ.10 వేలు



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలోని ఓదెల గ్రౌండ్‌లో సీనియర్ పాత్రికేయులు చెరుకు శంకరయ్య కుమారుడు చెరుకు గణేష్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ పోటీల్లో మండల లా స్థాయి, గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూ.15 వేల నగదు బహుమతి, రన్నరప్‌కు రూ.10 వేల నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. ప్రవేశ రుసుము రూ.1,200గా నిర్ణయించారు. ప్రతి మ్యాచ్ 10 ఓవర్ల పాటు నిర్వహించనుండగా, పవర్‌ప్లే మూడు ఓవర్లు ఉంటుందని పేర్కొన్నారు. అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమని, జట్లు నిర్ణీత సమయానికి మ్యాచ్‌లకు హాజరు కావాలని సూచించారు. పోటీల్లో రీఎంట్రీకి అవకాశం ఉందని, క్రీడాకారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని క్రీడాకారులకు అనుమతి లేదని, కేవలం గ్రామీణ ప్రాంత క్రీడాకారులు మాత్రమే పోటీల్లో పాల్గొనాలని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు 7799875143, 8978688431, 7569175264 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.



కనగర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం కనగర్తి గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి జన్మదినం సందర్భంగా కనగర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్, ఆప్తాల్మిక్ అధికారి లగిశెట్టి వంశీ సహకారంతో నిర్వహించిన శిబిరంలో గ్రామస్తులకు ఆధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. క్యాటరాక్ట్ ఉన్న వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడంతో పాటు రవాణా, భోజన సౌకర్యాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పరి సంధ్యారాణికుమార్, ఉపసర్పంచ్ మచ్చ సాయి రాణి, పంచాయతీ కార్యదర్శి అర్చన, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గర్నిళ్ల ప్రణీత్ కుమార్ చార్యులు, రామినేని ఆంజనేయులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో బుధవారం స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోక్సో చట్టం బాల్యవివాహాలు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఎవరైనా సోషల్ మీడియా వాట్సాప్ లో అసభ్యకరమైన మెసేజ్ పెడితే మాకు తెలియజేయాలని విద్యార్థులను కోరారు వచ్చే సద్దుల బతుకమ్మ దసరా పండుగను ఆహ్లాదంగా జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





మంచిరామిలో పెన్షన్ యాప్ వెరిఫికేషన్...

సుల్తానాబాద్, ప్రభాతవార్త: పెన్షన్ యాప్ వెరిఫికేషన్‌లో భాగంగా డీఎల్‌పీవో దేవకీదేవి, ఎంపీవో మోనిక బుధవారం మంచిరామి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెన్షన్ లబ్ధిదారుల వివరాల వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్న పల్లి గ్రామానికి చెందిన అనుముల రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందా రు మృతురాలి కుటుంబానికి స్థానిక నవ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం 50 కిలోల బియ్యం అందించారు ఈ కార్యక్రమంలో యూత్‌అధ్యక్షులుముస్కురాములు ఉపాధ్యక్షులు అనంతరెడ్డి యూత్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

పెద్దపల్లి జిల్లా పి అండ్ ఈసీ ఉద్యోగి ఎస్‌కే సాకత్ అలీ రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఉద్యోగుల సమస్యలను రాష్ట్రస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ స్టేషన్ పి అండ్ ఈసీ ఉద్యోగి ఎస్‌కే సాకత్ అలీ తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆయన స్టేట్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు రాష్ట్రస్థాయిలో కీలక పదవి దక్కడంపై జిల్లా ఎక్సైజ్ అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సాకత్ అలీ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాతోపాటు తెలంగాణలోని ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల సమస్యలను ఉన్నతస్థాయిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఎక్సైజ్ శాఖకు మంచి పేరు, ప్రతిష్ఠలు తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి అసోసియేషన్‌లో బాధ్యతలు చేపట్టిన సాకత్ అలీకి జిల్లా అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత

అంగన్వాడి కేంద్రాలకు కుర్చీలు,ఆట బొమ్మలు అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో బుధవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి చంద్రమ్మ , ముని మనుమరాలు జయత్రి క జ్యోతి త్రిపాఠీ గిఫ్ట్ గా 3 అంగన్వాడి సెంటర్లకు 30 కుర్చీలు,పిల్లలు ఆడుకోవడానికి ఆట బొమ్మలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, గ్రామ పాలకవర్గం సభ్యులు, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మీ,పంచాయతీ కార్యదర్శి సతీష్, అంగన్వాడీ టీచర్లు,గర్భిణీలు,బాలింతలు,అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు



సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే....

రామడుగు, ప్రభాతవార్త : రామడుగు మండలం లోని శ్రీరాములపల్లి గ్రామమాజీ సర్పంచ్ ఒంటెల వెంకటరమణ రెడ్డి వారి మాతృమూర్తి ప్రస్తుత సర్పంచ్ ఒంటెల సుగుణమ్మ ప్రమాదశత్తు క్రింద పడడంతో కాలు ఫ్రాక్చర్ కాగా కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బీఆరెస్ నాయకులతో కలసి బుదవారం సుగుణమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గంట్ల వెంకటరెడ్డి, నాయకులు విజేందర్ రెడ్డి,కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఉకంటి చంద్ర రెడ్డి, జూపాక మునిందర్ ఉన్నారు.

హైస్కూల్ విద్యార్థులకు టీ షర్టుల అందజేత



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలోని తక్కల్లపల్లి జెడ్పి హై స్కూల్‌కు చెందిన150 మంది విద్యార్థులకు బుధవారం గ్రామానికి చెందిన గొల్లపల్లి తిరుపతి జ్ఞాపకార్థం అతని కుటుంబ సభ్యులు టీ షర్టులను అందజేశారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీకట్ల లత, ఉప సర్పంచ్ కందుల వినోద్ గౌడ్, హైస్కూల్ హెడ్ మాస్టర్ శాంతిరాజు, శ్రీశైలం రాజేశం ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

ఎమ్మెల్యే సత్యంను సన్మానించిన నాయకులు

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల పరిధిలో భూపాలపట్నం, ఎదురుగట్ట గ్రామాల మధ్యలో ఉన్న డి 86 ప్రధాన కాలువపై ఉన్న బ్రిడ్జి పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరుకోవడంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రజల అవస్థలను అర్థం చేసుకొని బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడమే తరువాయి కోటి 57 లక్షలు మంజూరు చేయించి త్వరలో నిర్మాణం చేపట్టనుండడంతో భూపాలపట్నం, వెదురు గట్ట గ్రామాల నాయకులు ముఖ్యంగా భూపాలపట్నం గ్రామానికి చెందిన మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ మునిగాల విజయలక్ష్మి చందు తోపాటు పలువురు నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొలిమి కుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి, బండారి అఖిల్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



మోడీ, అమిత్ షా చేసిన ఓటు చోరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిఆర్ఎస్ నాయకులు గూండాల వ్యవహరిస్తున్నారు

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

మైనార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎంఏ. నయీమ్ ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ప్రభాతవార్త :

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా లు ఓటు చోరీకి పాల్పడి అక్రమంగా అధికారంలోకి వచ్చారని వాళ్లు చేసిన ఈ ఓటు చోరీపై పట్టణంతోపాటు గ్రామంలోని ప్రజలందరికీ నాయకులు, కార్యకర్తలు వివరించాలని రాష్ట్ర సంక్షేమ, ఎస్సీ, ఎస్టీ ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల, మైనార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎంఏ. నయీమ్ ఎన్నిక కాగా ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం స్థానిక జిఎస్ గార్డెన్లో బుధవారం నిర్వహించారు. ఈ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్,, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనపట్ల దినేష్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్ అలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు లు విచ్చేశారు. ముందుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కురుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి నూతన అధ్యక్షులుగా నియామకమైన ఎంఏ నయీమ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతర వారు మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓట్ చోరీకి పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న ఓటు హక్కును కూడా కాలరాసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కోరుట్ల అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం జువ్వాడి బ్రదర్స్ కృషి చేస్తున్నారని, వారి కృషి ఫలితంగానే నేడు జిల్లా మైనార్టీ అధ్యక్షులుగా కోరుట్ల పట్టణానికి చెందిన ఎంఏ నయీమ్ కు రావడం గొప్ప విషయం అన్నారు. 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదని అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థను బలోపేతం చేస్తుందని, ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ వ్యవహరించిన తీరు అసెంబ్లీ నియమ నిబంధనలకు విరుద్ధంగా నల్ల టీ షర్టులు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తే అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తే స్పీకర్ను అవమానించిన తీరు చాలా బాధాకరమన్నారు. దళితులు ప్రతిపక్ష నేత కేసీఆర్ను ఎర్రబెల్లిలో కలిసి ఎందుకు వెళ్లగా వాళ్ళు వెళ్లిన తర్వాత ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం ఎంతవరకు సమంజసం అని ఇది దళితులను అవమానించడమే అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు దళితులను ముఖ్యమంత్రి చేస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ నేడు దళితుల్ని అణగదొక్కాలని చూస్తున్నారన్నారు. కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని సంఘం శ్రీరాంపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ భూమిని అమ్మారని దానిపై పూర్తి విచారణ జరిపించి అట్టి ప్రభుత్వ భూమిని దళితులకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం నందయ్య



మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం తను చేస్తున్న కృషి వల్లే తనకు జిల్లా అధ్యక్ష పదవి దక్కిందని ప్రస్తుతం పదవులు తీసుకుంటున్న ప్రతి ఒక్కరూ కూడా పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మైనార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోరుట్ల పట్టణానికి చెందిన ఎంఏ నయీమ్ కు రావడంలో జువ్వాడి నర్సింగరావు చాలా కృషి చేశారని, రాబోయే రోజుల్లో కోరుట్ల పట్టణానికి చెందిన మహిళలకే జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వబోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆత్మ విమర్శన చేసుకొని పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసిందేమీ లేదన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని జిల్లాలో ఎక్కడా లేనివిధంగా కోరుట్ల నియోజకవర్గానికి ఇప్పటివరకు 8.16 కోట్ల నిధులను పుష్కరాల కోసం తీసుకురావడం జరిగిందన్నారు.కోరుట్ల నియోజకవర్గంలో 8 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని, త్వరలోనే మరో 60 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయని చెక్కులను అందజేస్తామన్నారు. నామినేటెడ్ పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరూ కూడా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నామినేటెడ్ పదవులు పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే ఇస్తామని పార్టీలో ఉండి పార్టీకి విరుద్ధంగా పనిచేసే వారికి ఎలాంటి నామినేటెడ్ పదవులు దక్కమన్నారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వర్ధంతి వేడుకల్లో కూడా స్థానిక ఎమ్మెల్యే పాల్గొనకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఖాదీ బోర్డు చైర్మన్ గా ఉన్న కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గాంధీ జయంతి రోజున కనీసం గాంధీజీ విగ్రహానికి కూడా పూలమాల వేయలేని వ్యక్తి అలాంటి వ్యక్తికి ఖాదీ బోర్డు చైర్మన్ పదవి ఎందుకని ప్రశ్నించారు. కోరుట్ల నియోజకవర్గానికి 12 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్,మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమయ్య, పలువురు సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



విద్యుత్ షాక్ తగిలిన యువకుడి పరిస్థితి విషమం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన కత్తెరమల్ల రమేష్ అనే యువకుడు గ్రామ పంచాయతీ విద్యుత్ పనుల విషయమై మంగళవారం హైమాస్ట్ లైటింగ్ మరమ్మత్తు పనిలో భాగంగా సరి చేస్తుండగా స్తంభం పైన ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలు తాకి షాక్ కు గురై పై నుండి ఒక్కసారిగా కింద పడి తీవ్రంగా గాయపడ్డట్లు తెలిసింది. వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ హాస్పిటల్ కు తరలించినప్పటికి పరిస్థితి విషమంగా ఉండటం తో హైదరాబాద్ కు తరలించినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం సదరు యువకుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నదని, షాక్ వల్ల శరీరం అంతా కాలిపోయిందని, స్పృహ లేకుండా ఉన్నాడని తెలిపారు. గ్రామానికి చెందిన ఓ ప్రముఖ వ్యక్తి విద్యుత్ మరమ్మత్తు పని చేయాలని చెప్పడం వలనే హైమాస్ట్ లైటింగ్ మరమ్మత్తు చేస్తుండగా తన సోదరుడు ప్రమాదానికి గురైనట్లు బాధితుడి సోదరుడు కత్తెరమల్ల నరేష్ ఆరోపిస్తున్నాడు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

భవిత కేంద్రం, పాఠశాలల్లో ఇన్చార్జి డిఈఓ తనిఖీ



..మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండలంలోని ఎంఆర్సి భవనంలో నిర్వహిస్తున్న తొమ్మిదవ తరగతి ప్రశ్నపత్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఇన్చార్జి డిఈఓ ప్రశాంత్ రెడ్డి సందర్శించి మూల్యాంకన ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా మూల్యాంకనంలో పాల్గొంటున్న మూల్యాంకన ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్ (డీఎస్సీ) జారీ చేసిన మార్గదర్శకాలు, తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన విద్యా లక్ష్యాలకు అనుగుణంగా మూల్యాంకనాన్ని అత్యంత బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని కఠిన సూచనలు ఇన్చార్జి డిఈఓ జారీ చేశారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని ప్రతిబింబించే విధంగా విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం భవిత కేంద్రం, మానకొండూర్ మండలంలోని ప్రభుత్వ బాలికల, బాలుర, పాఠశాలను సందర్శించి పాఠశాలల విద్యా పరిస్థితులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి రాపెల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.

భూవివాదంలో తల్లి, కొడుకుపై కేసు నమోదు

చందుర్తి అక్టోబరు 7: ప్రభాత వార్త

భూవివాదంలో తల్లి, కొడుకుపై కేసునమోదైనట్లు చందుర్తి ఎస్సై రమేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని నర్సింగపూర్ గ్రామానికి చెందిన నెరెళ్ల మల్లేశం ఇదే గ్రామానికి చెందిన నెరెళ్ల శారద వద్ద సర్వే నెంబర్ 337లో 0.07 గుంటలు భూమిని 2022 లో కొనుగోలు చేశాను. కొనుగోలు చేసిన భూమిలో కంపౌడ్ వాల్ పాత పునాదిపై పెట్టుకుంటుండగా, తమకు భూమి వస్తుందని, వెంగళ లత, అతని కుమారుడు మారుతిలు పనులు అడ్డుకుంటూ నెట్టి వేయడమే కాకుండా బూతలు తిట్టాడని మల్లేశం ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్షిప్లో మాస్టర్ తైక్వాండో క్లబ్కు స్వర్ణ పతకాలు

కోరుట్ల, ప్రభాతవార్త :

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరంలో అక్టోబర్ 2, 3, 4 తేదీల్లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్షిప్లో తెలంగాణ రాష్ట్రం తరఫున కోరుట్ల పట్టణానికి చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన ఏడుగురు క్రీడాకారులు పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.ఈ జాతీయ స్థాయి పోటీల్లో సబ్జూనియర్ మిక్స్డ్ పూమ్సే పెయిర్ విభాగంలో గాజుల వరలక్షి ్మ, బలగం హితార్థ్ అద్భుత ప్రదర్శన కనబరిచి బంగారు పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో స్వర్ణ పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, కోరుట్ల ప్రాంతాలకు తమ అకాడమీకి గర్వకారణంగా నిలిచారు.పోటీల అనంతరం పతకాలు సాధించి బుధవారం రాష్ట్రానికి తిరిగి వచ్చిన క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు



ముఠా శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కురువ శ్రీహరి, ట్రెజరర్ జి. సంతోష్ కుమార్ ఘన స్వాగతం పలికి క్రీడాకారులను, కోచ్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు కే. గంగారావు, మాస్టర్ తైక్వాండో క్లబ్ మెట్పల్లి ప్రెసిడెంట్ ఎలగందుల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిలాల్ పుర బాలాజీ రోడ్ లో పోషణ మాసం వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని బిలాల్పూర్, బాలాజీ రోడ్ పోషణ మాసం వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ టేకుల శిరీష నరేష్ మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం తదితర పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉప్పు, చక్కెర, నూనె వినియోగాన్ని



తగ్గించాలని తల్లిదండ్రులకు సూచించారు. తల్లులు, పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే గ్రామం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం 3 గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్ సాయిశ్వరి, ఇమ్రాన్, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం, మల్కాపూర్ గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్

శాంతిభద్రతల పరిరక్షణకే ముమ్మర తనిఖీలు రూరల్ ఏసీపీ విజయకుమార్

కొత్తపల్లి/అక్టోబర్ 7 (ప్రభాతవార్త) కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం, మల్కాపూర్ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా పోలీసులు విస్తృతంగా ఖికార్డన్ అండ్ సెర్చ్ తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. రూరల్ ఏసీపీ విజయకుమార్ పర్యవేక్షణలో, కొత్తపల్లి పోలీసు స్టేషన్ అధికారి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు బుధవారం సాయంత్రం ఈ తనిఖీలు చేపట్టాయి.గ్రామాల్లోని ప్రతి వీధిని జల్లెడ పట్టిన పోలీసులు, అనుమానిత వ్యక్తుల వివరాలు ఆరా తీశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి, నిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ విజయకుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ... ప్రజల భద్రత కోసమే ఈ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. గ్రామాల్లో అపరిచిత లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాలు, మోసపూరిత లింకులు, ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ, కాలనీలు, వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని సూచించారు.ఇన్‌స్పెక్టర్ బిల్లా



కోటేశ్వర్ మాట్లాడుతూ... శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావచ్చని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి.

ఓట్, సీట్ చోరీ పేటెంట్స్ కాంగ్రెస్ వే

మొట్టమొదటి ఓటు, సీటు చోరీకి తెరలేపింది కాంగ్రెస్సే.

దేశంలో పెద్ద ఎత్తున భోగస్ ఓట్లున్నాయని కాంగ్రెస్ చెప్పింది కదా.

జా...నేశ్ కుమార్ తప్పు చేస్తే కోర్టులో తేల్చుకోండి.

ఓట్, సీట్ చోరీ చేయాల్సిన కర్మ మోదీకి లేనేలేదు

.6 గ్యారంటీలపై పోరాడే దమ్ము బీఆర్ఎస్ కు లేదు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలున్నాయి.

పార్టీ ఏ బాధ్యత అప్పగించినా కార్యకర్తగా పనిచేస్తా.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి.సంజయ్.

కరీంనగర్, ప్రభాతవార్త : ఓట్ చోరీ, సీట్ చోరీ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ కే ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో మొట్టమొదటి ఓట్, సీట్ చోరీకి పాల్పడిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని చెప్పారు. 1946లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటీష్ పాలకులు కాంగ్రెస్ కోరిన సమయంలో దేశంలోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలన్నీ తొలి ప్రధాని అభ్యర్థిగా పటేల్ పేరు ప్రతిపాదిస్తూ ఓట్లేస్తే..ఒక్క పీసీసీ మద్దతు కూడా నెహ్రూను ప్రధాని చేసిన ఘనత కాంగ్రెస్ దేనని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీకి ఓట్, సీట్ చోరీకి పాల్పడాల్సిన కర్మ లేనేలేదన్నారు. ఆయనకు కుటంబమే లేదని, బ్యాంకు బ్యాలెన్స్, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు అవసరమే లేదన్నారు. ప్రధాని పదవి నుండి దిగిపోయిన వెంటనే జబ్బకు సంచి తగిలించుకుని సామాన్యుడిలా ప్రజా సేవలో తరించే మహనీయుడు మోదీ అని అభివర్ణించారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో గీతాభవన్ చౌరస్తా నుండి హౌజింగ్ బోర్డు కాలనీ పడవ చౌరస్తా వరకు సేవా జ్యోతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభకు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ వర్చువల్ గా ప్రసగించి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమం అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్,కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. దేశం కోసం, ప్రజల కోసం 25 ఏళ్ల ప్రజా సేవను గుర్తుగా సేవా జ్యోతి నిర్వహించాం. మోదీ దేశానికి చిరకాలం సేవలందించాలని ప్రజలంతా కోరుకుంటున్నారు. ప్రతి పేదింట్లో వెలుగులు నింపడం ద్వారా దేశాభివృద్ధి సాధించేలా మోదీ శ్రమిస్తున్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ నిర్విరామంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ సహా కొన్ని రాజకీయ మాటలు విని మోసపోయిన యువకులకు నా విజ...ప్తి.మోదీ రాజకీయ నేపథ్యం, చరిత్ర, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోండి. మోదీ లేని భారత్ ను ఊహించలేం. స్వార్థం వీడి దేశం కోసం ఆలోచించండి. 2014కు ముందు... నేడు భారత్ ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ఆత్మ విమర్శ చేసుకోండి.మోదీకి సొంత కుటుంబం లేదు... దేశ ప్రజలే ఆయన కుటుంబం. ఆయనకు డబ్బులు, బినామీ ప్రాపర్టీలు అవసరమే లేదు. దేశ సేవే ఆయన లక్ష్యం. ప్రధాని పదవి నుండి దిగిపోయినా జబ్బకు సంచి వేసుకుని ప్రజాసేవలో తరించే మహనీయుడు మోదీ. మోదీకి ఆయురారోగ్యాలు అందించాలని సేవా జ్యోతి నిర్వహించాం.ఎన్నికల కమిషన్ రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన సంస్థ. ఈసీ బీజేపీ జేబు సంస్థ కానేకాదు. ప్రజలంతా విచక్షణతో ఓట్లు వేస్తున్నారు కాబట్టే ప్రజాస్వామ్యం ఫరిఢవిల్లుతోంది. రాజ్యాంగ సంస్థను బదనాం చేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకే పెను ప్రమాదం.జా...నేశ్ కుమార్ అంశం కోర్టులో తేల్చుకోండి. రాజ్యాంగ సంస్థపై దాడి దుర్మార్గం. రాహుల్ గాంధీ ఈసీని ఎప్పుడైనా కలువొచ్చు. ఈసీ అపాయిట్ మెంట్ ఎందుకు తీసుకోలేదు? వందల మందితో దాడికి వెళితే అడ్డుకోక ఏం చేస్తారు?.ఓటు చోరీ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ కే ఉన్నయ్. దేశంలో మొట్టమొదటి ఓట్, సీట్ చోరీ చేసింది కాంగ్రెస్సే. దేశంలోని పీసీసీలన్నీ తొలి ప్రధాని అభ్యర్థిగా పటేల్ పేరు ప్రతిపాదిస్తే.... ఒక్క పీసీసీ మద్దతు కూడా నెహ్రూను ప్రధాని చేసిన ఘనత కాంగ్రెస్ దే.అర్హుడైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాదు, అనర్హులను ఓట్ల జాబితా నుండి తొలగించడమే సర్ లక్ష్యం. చనిపోయిన పీవీ నర్సింహారావు పేరు మొన్నటిదాకా ఓటర్ల జాబితాలో ఉంది. సర్ తో ఆ ఓటును తొలగించారు... అది కూడా తప్పేనా?.2.8 కోట్ల మంది చనిపోయారు. ఆ ఓట్లన్నీ తీసేయాలని కాంగ్రెస్సే చెప్పింది. తెలంగాణలోనే 70 లక్షల దొంగ ఓట్లున్నాయని అభిషేక్ సింఘ్వీ చెప్పారు కదా. మధ్యప్రదేశ్‌లో 60 లక్షల దొంగ ఓట్లున్నాయి. రాజస్థాన్‌లో 45 లక్షల డూప్లికేట్ ఓట్లున్నాయని సచిన్ పైలట్ చెప్పారు కదా?. కేరళంలో సర్ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయడంవల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని రమేశ్ చెన్నితల ప్రకటించారు కదా?.తెలంగాణలో 2014కు ముందు లక్షలాది మంది రోహింగ్యాలు, పాకిస్తాన్, బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులున్నారు. ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకుపైగా రోహింగ్యాల ఓట్లున్నాయి.ఎన్నికల సంఘానికి, బీజేపీకి ఏం సంబంధం? సీఈసీ తప్పు చేస్తే సుప్రీంకోర్టులో తేల్చుకోండి. మీ స్వార్థం కోసం రాజ్యాంగ సంస్థలపై బురద చల్లుతారా?.మరి ఆ ఓట్లన్నీ తొలగించాలా? వద్దా?.కేసీఆర్ భూ వివాదాలపై చర్యలు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా. చర్యలు తీసుకోవాలనే సోయి కాంగ్రెస్ కు లేనేలేదు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ లేదు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై పోరాడే దమ్ము బీఆర్ఎస్ కు లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలున్నాయని నాకు బీజేపీ ఎన్నో పదవులిచ్చింది. ఎన్నో అవకాశాలిచ్చింది. పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శిరసావహిస్తా. కార్యకర్తగా పార్టీ కోసం చేస్తానని తెలిపారు.







ఉద్యమ కళాకారుల త్యాగాలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.. రిలే నిరాహార దీక్షకు సీపీఐ మద్దతు

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆట, పాటలతో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన నిరుద్యోగ కళాకారుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయవద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఉద్యమ కాలంలో కళాకారులు ప్రజలను చైతన్యపరిచేందుకు కీలక పాత్ర పోషించారని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఉద్యోగాల కోసం కళాకారులు దీక్షలు చేపట్టాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి 1000 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కళాకారుల న్యాయమైన పోరాటానికి తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీపీఐ పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, జిల్లా అధ్యక్షుడు ఎండి రజాక్, తుంగాని రాకేష్, రాష్ట్ర సామాజిక మాధ్యమాల ఇన్‌చార్జి దబ్బేట పుష్పలత, రాష్ట్ర సాంస్కృతిక ఇన్‌చార్జి కలవేని రాణి, రాష్ట్ర నిర్వాహకురాలు, తెలంగాణ ఉద్యమ కళాకారులు కన్నూరి ఆంజనేయులు, గాజుల రమేష్, దుబాసి శ్రీనివాస్, పులిపాక బానిష్, నిట్టూరు సరూప, బట్టల గీత, పెండెం కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ సామర్థం పెంపు

కాల్వ శ్రీరాంపూర్: ప్రభాతవార్త



మండలంలోని మీర్జంపేట గ్రామ పరిధిలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ సామర్థ్యాన్ని విద్యుత్ అధికారులు పెంచినట్లు మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ తెలిపారు.మీర్జంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ సామర్థం పెంచాలని ఆ ప్రాంత రైతులు, ప్రజలు పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లగా, సామర్థం పెంచేందుకు సంబంధిత విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో సంబంధిత అధికారులు ఎస్సీ ఈ డి ఈ బ్రహ్మచారి, ఏ డి ఈ రవీందర్, ఏ ఈ ఈ శ్రీనివాస్ లు మీర్జంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ సామర్థ్యాన్ని 3 ఎం వి ఏ నుండి 5 ఎం వి ఏ కు పెంచడం జరిగిం దన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, సంబంధిత విద్యుత్ అధికారులకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు ఏఎంసి చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మీర్జాపేట్ సర్పంచ్ శైలజ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజణవేన సదయ్య, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన సర్పంచ్

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం హరిపురం గ్రామ స్వశక్తి మహిళా సభ్యులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 35 మంది మహిళలకు 45 రోజుల పాటు నిర్వహించనున్న టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు టైలరింగ్‌లో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి పొందడంతో పాటు కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు బేరం రాజయ్య, ఆసరి మహేందర్ యాదవ్, మాకోటి ఓదెలు, టైలరింగ్ ట్రైనర్ రవళితో పాటు సభ్యులు మాకోటి గౌతమి, స్వప్న, శ్రావణి, మమత, మోనిక తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణుల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యత

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావుతో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించి, ప్రాథమిక ఆరోగ్య సేవలను గ్రామస్థాయిలోనే అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సాతారం ఉప కేంద్రం ద్వారా ప్రాథమిక చికిత్స, ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.మహిళలు, గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సకాలంలో వైద్య సేవలు అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉప కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.కలెక్టర్ బి. సత్యప్రసాద్



మాట్లాడుతూ.. ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో సాతారం ప్రజలకు ప్రాథమిక వైద్యం మరింత చేరువైందన్నారు. ప్రజలకు సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు.జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ.. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. సాతారంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు గ్రామస్థులకు ఎంతో ఉపయోగకరమని, ప్రజలు అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, డీఎంహెచ్‌వో సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, తహసీల్దార్, వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, కమర్షియల్ షాపులను రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజేంగి నందయ్య,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖుతుబుద్దిన్ పాషా,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలేటి వినోద్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండి జాఫర్,జిల్లా కిసాన్



సేల్ ఉప అధ్యక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సేల్ చైర్మన్ చెరుకు సమ్మయ్య, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,పాత దాంరాజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేష్,మాజీ ఎంపిటీసీ !!మాజీ సర్పంచ్ సుదర్శన్,మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్,మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్,వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,గూడసోల్లు ముత్యం రెడ్డి,రెబ్బాస్ మల్లేష్,ఎట్టేం మల్లేష్, పరశురామ్, కళ్ళెం శ్రీనివాస్,కనుక దినేష్,దామ రాజేష్,పిట్టల వెంకటేష్,రాజేష్,సమీర్ సర్కార్,నల్లపోతరాజు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లలిత కళా సమితి స్థల పరిరక్షణకు పోస్టుకార్డు ఉద్యమం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

మెట్ పల్లి పట్టణంలోని లలిత కళా సమితి స్థలాన్ని కబ్జా, దురాక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ లలిత కళా సమితి, డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. చావిడి చౌరస్తాలోని హెడ్ పోస్టాఫీసు వద్ద పోస్టుకార్డులను పోస్టుబాక్స్‌లో వేసి ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లకు పంపించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సంస్థ స్థలాన్ని పరిరక్షించి, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకపోతే సోమవారం నుంచి పాత బస్టాండ్‌లోని శాస్త్రి చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని నాయకులు ప్రకటించారు.కార్యక్రమంలో డివిజన్ సాధన సమితి అధ్యక్షుడు తోకల సత్యనారాయణ, నాంపల్లి



గట్టయ్య, దేశీరాజు దేవలింగం, ఇల్లెందుల కృష్ణమాచారి, లలిత కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, డీఎల్ఎన్ వర్మ, కొండ్లేపు శ్రీనివాస్, శంకు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి లో వృద్ధురాలిని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఇన్‌గెట్ వద్ద బుధవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు ఓ వృద్ధురాలిని ఢీకొనడంతో వృద్ధురాలి రెండు కాళ్లు బస్సు టైర్ల కిందపడి నుజ్జునుజ్జు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. నిజామాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళుతున్న టీ.జి 07 యు ఎస్ 7031 ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు బస్ స్టాండ్ ఇన్ గెట్ నుండి లోపలికి వెళుతున్న క్రమంలో బండలింగాపూర్ గ్రామానికి చెందిన హనుమాయి (60) అనే వృద్ధురాలిని ఢీకొనడంతో వృద్ధురాలి రెండు కాళ్లు బస్సు టైర్ల కింద పడడంతో నుజ్జునుజ్జు అయ్యాయి స్థానికులు వృద్ధురాలిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వృద్ధురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

ఫ్యాక్స్ చైర్మన్ కు ఘన సన్మానం



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..

జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ గా నియమితులైన ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలగూరి దామోదర్ రావు ను పలువురు న్యాయవాదులు జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రజాస్వామ్య యువ న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుడికందుల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దామోదర్ రావు కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి పి బిట్ల నర్సయ్య, బొల్లె రాజన్న, అల్లే పురుషోత్తం, కంచి సురేష్, దుర్గయ్య భూమయ్య తదితర

మెట్‌పల్లి వార్త



కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా బైండ్ల శ్రీకాంత్ నియామకం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన బైండ్ల శ్రీకాంత్ బుధవారం నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెంగి నందయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాంత్ తక్షణమే బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు.తనకు అవకాశం కల్పించేందుకు సహకరించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావుకు శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానన్నారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని శ్రీకాంత్ తెలిపారు.

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా శభాష్ మోసిన్ నియామకం



మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎండి శభాష్ మోసిన్‌ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నందయ్య నియామక ఉత్తర్వులను బుధవారం జువ్వాడి నర్సింగరావు తో కలిసి మోసిన్ కు అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన మోసిన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావుకు, గాజంగి నందయ్య, జువ్వాడి కృష్ణారావు, మెట్పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముఖిమ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు

పంటలు పొట్టకొచ్చిన వేళ

శ్రీరాంసాగర్ కాలువలకు నీరు విడుదల చేయాలి

మల్లాపూర్, ప్రభాతవార్త:

పంటలు కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయాలని మల్లాపూర్ మండల రైతులు సింగిరెడ్డి భూమారెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, మైపాల్ బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటలు పొట్టకొచ్చిన సమయంలో నీరు అందకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.వర్షాభావ పరిస్థితులతో చెరువులు, కుంటల్లో నీటి లభ్యత తగ్గిపోవడంతో పంటలతో పాటు పశువులకు కూడా నీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. శ్రీరాంసాగర్ కాలువలకు వెంటనే నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలను నింపాలని విజ్ఞప్తి చేశారు. పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

ఘనంగా బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరన

ఈ నెల 17 నుంచి 27 వరకు ఉత్సవాలు.. 26న రథోత్సవం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. 202627 సంవత్సరానికి సంబంధించి ఈ నెల 17వ తేదీ నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను అట్టహాసంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ప్రచార పోస్టర్లను అధికారుల బృందం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్ దీపాలు, భద్రత తదితర మౌలిక వసతుల్లో



ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన వేడుకగా భావించే స్వామివారి రథోత్సవం ఈ నెల 26న అత్యంత వైభవోపేతంగా జరగనుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఆలయ ఈవో వెంకట మారుతి రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, దేవాలయ ప్రధాన అర్చకులు, వికాస తరంగిణి, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే డీఎస్సీ2003 బాధితులకు పాత పెన్షన్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు త్వరలోనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తామని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు దిశగా కమిటీకి నివేదిస్తామని, ఈహెచ్ఎస్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. జీవో 25 సవరించిన తర్వాతే వేసవిలో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను 5-10-15-20-25-30 ఏళ్లుగా వర్తింపజేయాలని పీఆర్సీ కమిషన్‌కు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2026-28 కాలానికి



జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గన్నమనేని శ్రీనివాసరావు, ఎడ్ల కిషన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, పొరుగు జిల్లాల బాధ్యులు తిరుపతిరెడ్డి, లక్ష్మినారాయణ, సుంకరి కృష్ణ, సామ్యానాయక్, శశిధర్ శర్మ పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలంలోని ఆవునూరు గ్రామంలో బుధవారం భారీ సంఖ్యలో తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరికలు జరిగాయి.సిరిసిల్ల నియోజకవర్గ నాయకులు అల్లేశంకర్,ముస్తాబాద్ మండల ఇన్చార్జ్ మార్వాడి దేవరాజు,ఆవునూరు గ్రామ ఇన్చార్జ్ చిన్ని బాల్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగగా ముఖ్యఅతిథిగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ కండువాలు కప్పి టిఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకున్నారు.ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ అధినేత కవితక్క చేస్తున్న ప్రజాసేవకు రాష్ట్రంలోని ప్రజలందరూ కవితక్క ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామగ్రామాన మహిళలు పార్టీలోకి సంతోషంగా చేరడం సంతోషకరమన్నారు. ఆవునూరు గ్రామంలో మహిళలు,పురుషులు పార్టీలో చేరుతుండగా నేను సైతం అంటూ స్వయంగా మావద్దకు వచ్చి మాదారపు వెంకటవ్వ (90) మా కవితక్క స్థాపించిన తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల ఇంచార్జ్ కదిరేభాస్కర్ గౌడ్, నియోజకవర్గ యువజన నాయకుడు సయ్యద్ జావిద్ మండల నాయకులు బైరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ అధ్యాపకురాలికి డాక్టరేట్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:సిరిసిల్ల జిల్లా లోని ఎస్ఆర్ఆర్ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్) విభాగం లెక్చరర్ అక్కెల కృష్ణవేణి డాక్టరేట్ సాధించారు. హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ రాజేందర్ బోయిని పర్యవేక్షణలో ఆమె పరిశోధన పూర్తి చేశారు.పీవీ అప్లికేషన్స్ కోసం తక్కువ వోల్టేజ్ ఒత్తిడి, పరిమిత విడిభాగాలతో పనిచేసే ట్రాన్స్‌ఫార్మర్ రహిత హైగెయిన్ బూస్ట్ కన్వర్టర్ అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనకు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. పరిశోధన క్రమంలో ఆమె 5 అంతర్జాతీయ స్కోపస్ పరిశోధనా పత్రాలను సమర్పించారు. డాక్టరేట్ సాధించిన కృష్ణవేణిని కళాశాల ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ) పి. ప్రభాకరచారి, అధ్యాపక బృందం, కుటుంబ సభ్యులు అభినందించారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం నేరళ్ల,చిన్నలింగాపూర్ గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగేల రాజు స్థానిక సర్పంచ్ లతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్డుల ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సన్న బియ్యం,ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు పొన్నం లక్ష్మణ్,శ్యాగ విజయ దేవేందర్,మాజీ ఎంపీటీసీ బైరనేని రాము,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎడ్ల తిరుపతి, నాయకులు లక్ష్మణ్, నారాయణ,శంకర్,ఆనంద్, రవీందర్,వినీష్,పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముస్కానిపేటలో రెండు ఆలయాల్లో చోరీ

హుండీల తాళాలు పగలగొట్టి నగదు,వెండి ఆభరణాల అపహరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని ముస్కానిపేట గ్రామంలో రెండు ఆలయాల్లో చోరీ జరిగింది.గ్రామానికి చెందిన పెరంబదూరు సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఫిర్యాదు వివరాల ప్రకారం..గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ తాళం పగలగొట్టి హుండీని తెరిచి అందులో ఉన్న సుమారు రూ.3 వేల నగదును దుండగులు అపహరించారు.అనంతరం ఎల్లమ్మ ఆలయం తాళం కూడా పగలగొట్టి అమ్మవారి మెడలో ఉన్న రోల్డ్‌గోల్డ్ పుస్తె,రెండు వెండి కళ్ళు,వెండి మట్టెలతో పాటు హుండీలోని నగదును ఎత్తుకెళ్లారు.రెండు ఆలయాల్లో చోరీకి గురైన నగదు,ఆభరణాల మొత్తం విలువ సుమారు రూ.5 వేల వరకు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఉపేంద్రా చారి తెలిపారు.

సిరిసిల్ల వార్త

ఘనంగా సేవా జ్యోతి యాత్ర



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన‘సేవా సంకల్ప్ అభియాన్’లో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్రను ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రధాని మోదీ ప్రసంగాన్ని పార్టీ శ్రేణులు వీక్షించాయి. అనంతరం నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ వెలిగించిన కాగడాను ముఖ్య అతిథి, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి అందజేసి ‘సేవా జ్యోతి యాత్ర’ను ప్రారంభించారు. పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జ్ గంగాడి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాసేవే పరమావధిగా ప్రధాని మోదీ సాగిస్తున్న పాలన కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నేతలు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, కరెడ్ల మధుకర్, వివిధ మోర్చాల అధ్యక్షులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ..



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సెస్ ఉద్యోగి జేఏవో సంతోష్ తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేశారు.విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. సుమారు 30 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ చేయడం పట్ల పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ ను సర్పంచ్ నాయిని సాయికృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు,ఉప సర్పంచ్ చీమల పర్శరం,ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి గీత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ విలువలను కాపాడాల్సిన బాధ్యత మహిళలదే

..మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



కుటుంబ విలువలను, సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత మహిళలపైనే ఉందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో ఎనిమిదవ బ్యాచ్ లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబానికి ఆర్థికచేయూతనందించాలనే ఉద్దేశంతో సేవా భారతి ఆధ్వర్యంలో గత మూడు నెలలు గా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను అందించడం అభినందనీయం అన్నారు. ఆర్థిక స్వాతంత్రాన్ని సాధించడంతోపాటు తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లులపైనే ఉంటుందన్నారు. తమ పిల్లలకు చదువుతోపాటు ఉత్తమ సంస్కారాన్ని కుటుంబ విలువలను అందించాలని సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని సాధ్యమైనంత తగ్గించి పర్యావరణ పరిరక్షణ కోసం గృహిణులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త గా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు ఉత్తమ విలువలు క్షీణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి గర్వకారణమైన భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను, కుటుంబ విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మహిళలపైనే ఉందన్నారు. సేవా భారతి ద్వారా శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందుతూ తమకు తోచిన రీతిలో సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంత రావు, ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ, సేవా భారతి జిల్లా అధ్యక్షుడు ఎస్పీ సుబ్రహ్మణ్యం, వాల్మీకి ఆవాస కార్యదర్శి మదన్మోహన్ రావు, ఆవాస సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, బొమ్మెర సత్యనారాయణ, స్రవంతి, శిక్షణ కేంద్రం ఇన్చార్జ్ కవిత మహిళలు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ కేంద్రంలో బతుకమ్మ

అవగాహన పెంచుకోండి.. పరిహారం పొందండి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



గ్యాస్ ప్రమాదాలు జరిగాయాన్న వార్తలు తరుచుగా వింటూనే ఉంటాం.ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా కొన్ని సార్లు దుర్ఘటనలు చోటు చేసుకుంటూన్నాయి.మానవ ఆరోగ్యం, పర్యావరణ పరి రక్షణ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం సిలిండర్లను రాయితీపై ఇస్తున్నాయి.గ్యాస్ సిలెండర్ ప్రమాదం జరిగితే ఆయిల్ కంపెనీలు లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద ఉచితంగా పరిహారం అందజేస్తాయి.సరైన అవగాహన లేక పోవడం తో, గ్యాస్ కంపెనీ లు సైతం అవగాహన కల్పించక పోవడం తో వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు.మరణిస్తే రూ. 6 లక్షలవరకు,గాయపడితే ఆస్పత్రి ఖర్చులకు రూ.2 లక్షల వరకు, ఆస్తి నష్టం కలిగితే రూ.లక్షల వరకు పొందే వీలుంది.ప్రమాదం జరిగిన వెంటనే సంబందించిన పోలీస్ స్టేషన్ కు,గ్యాస్ ఏజెన్సీ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి నష్టపరిహారం పొందే విధానం ఇలా...హరి అశోక్ కుమార్, సీనియర్ న్యాయవాది, జగిత్యాల.ప్రమాదం జరిగిన వెంటనే సంబందించిన పోలీస్ స్టేషన్ లో ఎఫ్. ఐ. ఆర్ నమోదు చేయించాలి.గ్యాస్ కనెక్షన్ ఉన్న కంపెనీకి రాత పూర్వక ఫిర్యాదు చేయాలి.గ్యాస్ ఏజెన్సీ అధికారులు,ఆయిల్ కంపెనీ ప్రతి నిధులు సంఘటన స్థలానికి వచ్చి క్షేత్ర స్థాయి లో విచారణ జరుపుతారు.ఏ కారణం తో ప్రమాదం జరిగిందనే విషయం లో నిషిత పరిశీలన చేస్తారు.విచారణ అనంతరం ఎఫ్ ఐ ఆర్ కాపీ, మరణిస్తే పోస్టు మార్టము రిపోర్ట్, మరణ ధ్రువపత్రం,గాయపడితే మెడికల్ బిల్లులు,డిస్చార్జ్ సమ్మరీ,డాక్టర్ ప్రిస్క్రిప్షన్,ఆస్తి నష్టం కలిగితే ఫోటో లు,అంచనా పత్రాలు అందించాల్సి కంపెనీకి ఉంటుంది.కంపెనీ భీమా సంస్థ పరిశీలన అనంతరం భాధితులకు లేదా నామినీ లకు పరిహారం అందజేస్తారు.

జగిత్యాలలో ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్ర

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..





: భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆధ్వర్యంలో 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా జగిత్యాల పట్టణంలో వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్ర కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుపరిపాలనతో పాటు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎస్వీఎల్ఆర్ గార్డెన్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. అనంతరం ఎస్వీఎల్ఆర్ గార్డెన్ నుంచి తహశీల్ చౌరస్తాలోని అంబేద్కర్ కూడలి వరకు సేవా జ్యోతి పాదయాత్ర నిర్వహించారు. .ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వి. మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. .బీజేపీ జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి, మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్, నలవాల తిరుపతి, పిల్లి శ్రీనివాస్, ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్, బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు కాశెట్టి తిరుపతి, యువ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇట్టేడి శేఖర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దురిశెట్టి మమత, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, మ్యాదరి అశోక్, పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివ్, ఆఫీస్ కార్యదర్శి జుంబర్తి దివాకర్, పాత రమేష్, మర్రిపల్లి సత్యం, ఆకుల మహేష్, మల్లారెడ్డి, దొనకిల నవీన్, భాస్కర్, కుమ్మరి తిరుపతి, పంచరి విజయ్, సింగం పద్మ, మంచే రాజేష్, డీటీ వెంకటేష్, పూదరి పవన్, బన్న సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వివిధ మండలాల అధ్యక్షులు, మోర్చాల కార్యవర్గ సభ్యులు, బీజేపీ నాయకులు, ఎస్సీ మోర్చా, యువ మోర్చా, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 15వ పంచదశ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌ను నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్‌కు అందజేశారు.అనంతరం జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించేలా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం, తిరుపురం రాంచందర్, ద్యావనపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైభవంగా వన్యప్రాణి వారోత్సవాలు

.బీర్ పూర్ ప్రభాత వార్త



.మానవాళి మనుగడకు, పర్యావరణ సమతుల్యతకు విడదీయరాని బంధం ఉన్న అడవులను, వృక్ష సంపదను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల అటవీ జంతువుల ఉనికి తీవ్ర ప్రమాదంలో పడుతోందని ధర్మపురి రేంజ్ అటవీ అధికారి వంగ శ్రీనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పరిధిలోని చిత్రవేణిగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖివన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలుఖి అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రకృతిపై ప్రత్యక్ష అవగాహన, వన్యప్రాణుల సంరక్షణపై బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. చిన్నతనం నుంచే పిల్లలలో పర్యావరణ స్పృహను రేకెత్తించేలా అధికారులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దారు.సమావేశంలో రేంజ్ అటవీ అధికారి శ్రీనాథ్ మరియు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ, "ప్రభుత్వం ఎంతటి కఠినమైన చట్టాలను అమలు చేస్తున్నప్పటికీ, కొందరు వేటగాళ్లు మరియు అక్రమార్కులు స్వార్థంతో వన్యప్రాణులను హతమారుస్తుండటం శోచనీయం. జీవవైవిధ్యాన్ని, ప్రకృతి ప్రసాదిత జంతు సంపదను కాపాడుకోవడం కేవలం ప్రభుత్వానికో, అటవీ శాఖకో పరిమితమైన అంశం కాదు; సమాజంలో ప్రతి ఒక్క పౌరుడి ప్రాథమిక బాధ్యత. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కావున, వారిలో చిన్నతనం నుంచే జంతువుల పట్ల దయ, ప్రకృతి పట్ల ప్రేమను నింపడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం" అని ఉద్ఘాటించారు.అనంతరం పోటీల్లో తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అటవీ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీ సెక్షన్ అధికారులు చంద్రారెడ్డి, రాథోడ్ ప్రకాష్, జూనియర్ సహాయకులు గోపీనాథ్ రెడ్డి, అటవీ బీట్ అధికారులు నవీన్, ఆనంద్, రవీందర్, రమేష్, కిరణ్, నాగరాజు, నరసయ్య, సాంబయ్య, బేస్ క్యాంప్ సిబ్బందితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, రవి, వినోద్, మోనిక, సుజాత, దివ్య, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు

సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ కవచం: కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

తెలంగాణ సైబర్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో 'ఆగండి.. ఆలోచించండి.. సరిచూసుకోండి' అవగాహన ప్రచురణ విడుద అస్త్ర సమావేశ మందిరంలో ఘనంగా అవగాహన సదస్సు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

సాంకేతికత పెరుగుతున్న కొద్దీ అంతర్జాల నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, వీటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పిలుపునిచ్చారు.తెలంగాణ సైబర్ భద్రతా విభాగం సౌజన్యంతో రూపొందించిన 'ఆగండి.. ఆలోచించండి.. సరిచూసుకోండి' అవగాహన ప్రచురణను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ పరిధిలోని అస్త్ర సమావేశ మందిరంలో ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా జరుగుతున్న అంతర్జాల మోసాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు:వ్యాపార మోసాలు: నకిలీ రసీదులు, నకిలీ కొనుగోలు ఉత్తర్వులతో వ్యాపారులను మోసం చేసే ముఠాలు ఉన్నాయి. చెల్లింపులు చేసేముందు విక్రేత వివరాలు, బ్యాంక్ ఖాతాలను క్షుణ్ణంగా సరిచూసుకోవాలి.పాక్షిక సమయ ఉద్యోగ)మోసాలుఇంటి నుండి పనిచేసే పేరుతో తక్కువ శ్రమకు ఎక్కువ డబ్బులు వస్తాయంటూ వచ్చే ఆఫర్లను నమ్మవద్దు. అసలైన సంస్థలు ముందస్తుగా ఎటువంటి నమోదు రుసుములు అడగవు.నకిలీ రుణ విభాగాలు: తక్షణమే రుణాలు ఇస్తామంటూ మోసపూరిత విభాగాలు (యాప్స్) ద్వారా చిరునామాలు, ఫోటోలు సేకరించి వేధింపులకు గురిచేసే ప్రమాదం ఉంది. గుర్తుతెలియని రుణ విభాగాలను ఫోన్లలో స్థాపించరాదు.వంచన మోసాలు:



బ్యాంక్ అధికారులు, పోలీసులమని బెదిరిస్తూ వచ్చే పిలుపుల (కాల్స్) పట్ల జాగ్రత్త వహించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏకకాల రహస్య సంకేతాలు (ఓటీపీలు), సంకేత పదాలు (పాస్‌వర్డ్‌లు), వ్యక్తిగత వివరాలు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దు.అంతర్జాల కొనుగోలు మోసాలు: భారీ తగ్గింపుల పేరుతో సామాజిక మాధ్యమాల్లో వచ్చే నకిలీ జాలస్థలాల (వెబ్‌సైట్లు) లంకెలను నమ్మి ముందుగానే నగదు చెల్లించి మోసపోవద్దు.ఎవరైనా అంతర్జాల మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా కీలక సమయంలో జాతీయ సైబర్ సాయం సంఖ్య 1930 కు లేదా అధికారిక జాలస్థలం ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.అంతర్జాల నేర రహిత సమాజ స్థాపనకు ప్రతి పౌరుడూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద లంకెలను తెరవవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ సీ పీ వెంకటస్వామి, పట్టణ నిరీక్షకులు, సైబర్ విభాగపు ఉప నిరీక్షకులు అనూష, సిబ్బంది, శ్రీ రాజరాజేశ్వర కలాశాల బాధ్యులు తిరుపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఎంపీల అరెస్టు అప్రజాస్వామికం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్, ప్రభాతవార్త :

ఓటరు జాబితాల సవరణ పేరుతో దేశంలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే పరిస్థితులు నెలకొంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. ఓటర్ల హక్కులపై ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేసి వేణుగోపాల్ తో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన తీవ్రంగా ఖండించారు.బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ల"ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం. ఆ ఓటు హక్కుకు సంబంధించిన అనుమానాలు, సందేహాలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదు" అని రాజేందర్ రావు అన్నారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండాల్సిన అవసరం ఉందని, ఎన్నికల సంఘం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలని ఆయన అన్నారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమగ్రంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "దేశ ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం ఒక కాపలాదారు. కానీ అదే వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తలెత్తే పరిస్థితి రావడం ఆందోళనకరం. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారనీ ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఆయన ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ సిఈసి పదవికి రాజీనామా చేయాలని ఆయన



డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోరాటం చేయడం లేదని రాజేందర్ రావు అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, ఆ హక్కును అణచివేసేందుకు అరెస్టులు, నిర్బంధాలను ఉపయోగించడం సరైన విధానం కాదని రాజేందర్ రావు అన్నారు. "రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం ద్వారా వారి గొంతును అణచివేయలేరు. దేశ ప్రజల గొంతుకను కూడా అణచివేయ లేరని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ఎవరూ కాలరాయలేరు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని రాజేందర్ రావు డిమాండ్ చేశారు. ఓటరు జాబితాల సవరణ నుంచి ఎన్నికల ఫలితాల వరకు ప్రతి దశలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. "దేశంలో ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఓటు హక్కు బలంగా ఉండాలి. ఓటు హక్కు బలంగా ఉండాలంటే ఓటరు జాబితాలు పారదర్శకంగా ఉండాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండాలి. ఈ మూడు అంశాల్లో ఎక్కడైనా అనుమానం తలెత్తితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది. అందుకే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుంది" అని వెలిచాల రాజేందర్ రావు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు.

కరీంనగర్‌లో ఘనంగా బిజెపి సంకల్ప సభ సేవా జ్యోతి కార్యక్రమం

.కరీంనగర్, ప్రభాతవార్త

:ప్రధాని మోదీ జన్మ దినోత్సవము, సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలోకరీంనగర్ లో ఖిసంకల్ప సభఖి ఖిసేవా జ్యోతిఖి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రోగ్రాంలో భాగంగా ముందుగా కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుండి హౌసింగ్ బోర్డ్ చౌరస్తా వరకు బీజేపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తా వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్క్రీన్ ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ల సందేశాన్ని వర్చువల్ బీజేపీ శ్రేణులు ఆసక్తిగా వీక్షించారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై ప్రధాని మోడీ చేసిన సూచనలను పార్టీ శ్రేణులు ఆలకించారు. ఖివికసిత్ భారత్ఖి లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కార్యకర్త నిబద్ధతో పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి , డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ బిజెపి ఇన్చార్జి , రాష్ట్ర



నాయకులు శాంతికుమార్ , మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, వివిధ మోర్చాల అధ్యక్షులు సంఘ నరేష్ , నిర్మల రెడ్డి , శ్రీనివాస్ నాయక్ , బత్తుల లక్ష్మీనారాయణ , ఆకుల రాజేందర్ , మోతే గంగారెడ్డి లతోపాటు కార్పొరేటర్లు , జోన్, మండల అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు పెద్ద

కరీంనగర్ వార్త



వయోవృద్ధులు సమాజానికి మార్గదర్శకులు

.వారిని గౌరవించడం మన బాధ్యత.

వృద్ధుల సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.

కరీంనగర్ కలెక్టరేట్ ప్రభాతవార్త:

వయోవృద్ధులు తమ జీవిత అనుభవాలతో నవ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే మార్గదర్శకులని,వారిని గౌరవించడం మన బాధ్యత అని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.మహిళలు,పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం జరిగాయి.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరి జీవితంలో వృద్ధాప్యం అనేది ఒక సహజమైన దశ అని, సమాజం దానిని బలహీనతగా చూడకుండా గౌరవించాలని పిలుపునిచ్చారు.మన సంస్కృతిలో పెద్దల సలహాలు,దీవెనలు ఎంతో అమూల్యమైనవని తెలిపారు.జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూసి,ఎన్నో త్యాగాలు చేసిన వృద్ధులకు వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం, సరైన సంరక్షణ అందించడం కుటుంబంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ వీటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు పని చేస్తోందని తెలిపారు.వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం జిల్లాలో ప్రత్యేక వైద్య శిబిరాలను, సేవలను నిరంతరం అందుబాటులో ఉంచుతామని అన్నారు. వృద్ధులు తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని, యోగ,వ్యాయామం వంటివి అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలు అందిస్తున్న పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను,సీనియర్ సిటిజన్లను శాలువాతో ఘనంగా సత్కరించి, పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వివిధ వృద్ధాశ్రమాల నిర్వాహకులు, సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో వయోవృద్ధులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులు

కొత్తపల్లి అక్టోబర్ 7 (ప్రభాతవార్త)



కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్కు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని ఈ క్రీడను రాయల్ గేమ్గా పరిగణించడం జరుగుతుందని టేబుల్ టెన్నిస్ ఆడడం ద్వారా శారీరక దృఢత్వం పొందవచ్చనీఆలోచన విధానం పదునుగా మారుతుందని అభిప్రాయపడ్డారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ ఇప్పిస్తూ వివిధ టోర్నమెంట్లకు ఎంపికయ్యే విధంగా ప్రోత్సహిస్తున్నామని ఈ క్రమంలో ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లోని ఒక ప్రైవేట్ అకాడమీలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న పాఠశాలకు చెందిన కళ్యాణం సహర్ష్ సాయి(8వ తరగతి) హమ్సి కామణి(8వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి త్వరలో నిర్వహించబోయే ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్14 బాల బాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు సైతం అర్హత సాధించారని హర్షం వ్యక్తం చేశారు గెలుపొందిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, న్యాయమ ఉపాధ్యాయులు

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

రాజకీయ పార్టీల నేతలకు ఆర్డీవో జలకుమారి పిలుపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వంద శాతం విజయవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల నాయకులు సంపూర్ణ సహకారం అందించాలని హుజురాబాద్ ఆర్డీవో నాయక్‌వాడి జలకుమారి కోరారు. బుధవారం హుజురాబాద్ శివారులోని కేసీ క్యాంప్‌లో ఉన్న ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... ఓటరు జాబితాలో తప్పులున్న వారికి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసిందన్నారు. ఈ నోటీసులకు సంబంధించి చాలా మంది ఓటర్లు ఇప్పటికే తమ వివరణ ఇచ్చారని, అయితే ఇంకా కొంతమంది నుంచి స్పందన రావాల్సి ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్లు ఆ నోటీసులకు తగిన సమాధానం ఇచ్చేలా రాజకీయ పార్టీల నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ/బిఎల్వోలు) చొరవ తీసుకుని ప్రోత్సహించాలని ఆమె సూచించారు. అందరి కృషితోనే ఈ ప్రక్రియ 100 శాతం పూర్తవుతుందని స్పష్టం చేశారు.



ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, తహశీల్దార్లు జక్కని నరేందర్, రమేష్, సురేష్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకిషన్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ టీఎంయూ గౌరవ అధ్యక్షుడిగా ప్రభాకర్ రావు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) హుజురాబాద్ డిపో గౌరవ అధ్యక్షుడిగా నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక బస్ డిపో ఆవరణలో కార్మికులు, యూనియన్ నాయకులు ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టిసీ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా తాను నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్మికుల హక్కులకు, వారి ప్రయోజనాలకు భంగం వాటిల్లే పరిస్థితి వస్తే, ఏ క్షణంలోనైనా వారికి పూర్తి అండగా నిలబడి పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంయూ గ్యారేజీ రీజినల్ కార్యదర్శి సాదుల కిషోర్, డిపో కార్యదర్శి



టి.ఎస్. సింగ్, అధ్యక్షుడు జి. శ్రీనివాస్ రెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ డిపో అధ్యక్షుడు ఎం. రమేష్, నాయకుడు సి.హెచ్. రమేష్, జేపీసీ గ్యారేజీ కార్యదర్శులు కె. చక్రపాణి, ఏ. శ్రీనివాస్, టి. శ్రీనివాస్, కే. అశోక్ బాబు, ఏవీ రాజం, ఎన్. రవి, టి. మహేష్, ఏవి భాస్కర్, ఆర్. కిషన్, పి.ఎస్. రెడ్డి, బీజేలాల్, మహిళా కార్యదర్శులు సుమలత, పి.బి. లక్షి ,శ్రవంతి, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

వరి సాగులో కృత్రిమ మేధస్సు వినియోగం

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఆధునిక వరి సాగులో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో భారతీయ వరి పరిశోధనా సంస్థ వారు రైస్ ఏఐ స్ట్రెస్ ఎవాల్యుయేటర్ (రేస్)ఆప్ ను రూపొందించారు.ఈ ఆప్ వరి పంటలో కనిపించే సమస్యలను ఫోటోల ఆధారంగా గుర్తించి,ఏఐ ఆధారిత నమూనాలతో తక్షణ పరిష్కారాలను సూచిస్తుంది.ఈ నేపథ్యంలో 07 అక్టోబర్ 2026 న, భారతీయ వరి పరిశోధనా సంస్థ,హైదరాబాద్, కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట వారి సహకారంతో కరీంనగర్ జిల్లా, జమ్మికుంట,ఇల్లందకుంట మండలాలలో రెండు గ్రామాలలో ఈ అవగాహన సదస్సు నిర్వహించి, రైతుల ఫోనులలో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేశారు.ఈ కార్యక్రమములో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి శైలజ మాట్లాడుతూ రైతులు ఈ రేస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, మట్టి పరీక్షల ఆధారంగానే రసాయనిక ఎరువులను వాడాలని రైతులకు వివరించారు.ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణవేణి వరి పంటలో తలెత్తే సమస్యలకు తీసుకోవలసిన సరైన నివారణా చర్యల గురించి సమగ్రంగా



వివరించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరిపంటలో వచ్చే చీడ పీడల సమస్యలు అప్ ను ఉపయోగించుకొని ఎలా నిర్ణయాలు తీసుకోవాలో వివరించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్,జి అశోక్, ఎస్ఆర్టి కోఆర్డినేటర్ మహేష్, ప్రశాంతి, వేణుగోపాల్, వెంకట్ రెడ్డి, ఏటిఎంఏ చైర్మన్, సేంద్రీయ వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది, బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట మార్కెట్లో పత్తి గరిష్ట ధర రూ 8600

రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలి

మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు.జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డుకు రైతులు బుధవారం 32 ట్రాలీలలో 158 క్వింటాలు కొత్త పత్తిని విక్రయానికి తీసుకరావడం జరిగినది. ఖరీదు వ్యాపారస్తులు వేలం పాటలో పాల్గొని క్వింటాలు కు గరిష్ట ధర రూ 8,600 కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ఇంటి వద్ద ఎండ బెట్టి శుభ్రపరిచి నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకవచ్చి అధిక ధరలు పొందాలని సూచించారు. గ్రామాలలో దళారులకు తక్కువ ధరలకు అమ్మి నష్ట పోకుండా ఉండాలని,రైతులకు ధరల విషయములో గాని, తూకములో గాని, ఎలాంటి సమస్యలు వచ్చిన మా దృష్టికి తీసుకవస్తే వారిపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, రైతులకు న్యాయం జరిగేల చూసుకుంటామని తెలిపారు. మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అధ్యక్షతన పాలకవర్గం కాటన్ మార్కెట్ కార్యాలయంలో అడ్తి వ్యాపారస్తులతో సమావేశము నిర్వహించి పలు సూచనలు చేశారు.రైతులను నేరుగా మార్కెట్ యార్డుకు వచ్చే విధముగా ప్రోత్సాహంచాలనీ,మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులకు మంచి పోటి ధర ఇప్పించాలనీ,మార్కెట్



యార్డులో వేసిన ధరలను తగ్గకుండా చూడాలనీ,రైతులు తీసుకవచ్చిన సరుకులు అమ్మిన రోజునే డబ్బులు చెల్లించాలనీ,రైతులు తీసుకవచ్చిన సరుకులు అమ్మిన వెంటనే తక్ పట్టి ఇవ్వాలనీ,మార్కెట్ యార్డు నకు అనివార్య కారణాల వలన లేటుగా వచ్చే వాహనాలను నేరుగా అమ్ముకోకుండా మార్కెట్ యందు బిడ్డింగ్ రిజిస్టర్ లో నమోదు చేసుకొని అమ్మిపించుకోగలరనీ,ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ8,667 కంటే తక్కువగా ధరపలికినట్లయితే కపాస్ కిసాన్ యాప్ ద్వారా సి.సి.ఐ వారికి అమ్ముకునే విధముగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమములో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు శ్రీపతి రెడ్డి, రాజేశ్వరరావు, ఎగ్గెటి సదానందం, సురేష్, తిరుపతి, శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది, అడ్తి వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త





మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

కమలాపూర్: ప్రభాత వార్త.

తోటి మిత్రుడి మృతితో చలించిపోయిన పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. తమ సహచర విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచారు.కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన 199798 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి చిదురాల శివకుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడింది. విషయం తెలుసుకున్న అదే బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు వెంటనే స్పందించారు.తమ వంతు సహాయంగా రూ. 27,000 లను సేకరించి, మృతుడు శివకుమార్ కుమార్తె పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ డిపాజిట్ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పల్లె నరేందర్ రెడ్డి, బైరా ఆశోక్, వేణు, మాట్ల సంపద, సదయ్య, పబ్బు ఐలయ్య, పల్లె కరుణాకర్ రెడ్డి, పోతన వేణ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డిఓ

.జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త;

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం హుజురాబాద్ ఆర్డిఓ జల కుమారి సందర్శించారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా హుజురాబాద్ ఆర్డిఓ జల కుమారిని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, తహసిల్దార్ గడ్డం సుధాకర్, ఆర్ఐ గడ్డం శంకర్, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు మహిళా సంఘం అధ్యక్షురాలిగా తోట స్వప్న నియామకం



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల మోత్కులగూడెంలో మహిళల హక్కుల సాధన కోసం ఏర్పాటు చేసిన మున్నూరు కాపు మహిళా సంఘ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున మోత్కులగూడెం మున్నూరు కాపు మహిళా సంఘం అధ్యక్షురాలిగా తోట స్వప్న ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యదర్శిగా పొనగంటి విజయ, కోశాధికారిగా పొనగంటి స్వప్న, ఉపాధ్యక్షురాలుగా పొనగంటి వాసవి, సహాయ కార్యదర్శిగా పొనగంటి ఉమాదేవిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, విష్ణు ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ సమస్యలు పరిష్కరించాలి

రెండేళ్లుగా స్లిప్పులు లేవు.. పెన్షన్ల మంజూరులో జాప్యం

లోన్ల కోసం దరఖాస్తులు

గోదావరిఖని,ప్రభాత వార్త; సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ సమస్యలు పరిష్కారానికి సోచుకోకపోవడంపై ఏఐటీయూసీ ఆందోళన చేపట్టింది. బుధవారం గోదావరిఖని ఐబీ కాలనీలోని సీఎంపీఎఫ్ కార్యాలయం ఎదుట సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎంపీఎఫ్ కమిషనర్ గోవర్ధన్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అందజేశారు.శాశ్వత కార్మికులు, ఉద్యోగులకు 202425, 202526 సంవత్సరాలకు సంబంధించిన సీఎంపీఎఫ్ స్లిప్పులు అందలేదని సీతారామయ్య తెలిపారు. దీంతో తమ ఖాతాల్లోని నిల్వల వివరాలు తెలుసుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. వివిధ అవసరాల కోసం దరఖాస్తు చేసుకున్న సీఎంపీఎఫ్ రుణాలు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.కాంట్రాక్టు కార్మికులకు కూడా రెండేళ్లుగా సీఎంపీఎఫ్ స్లిప్పులు అందడం లేదని అన్నారు. రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ల మంజూరులో జాప్యం జరుగుతోందని, పెన్షనర్లు మృతి చెందిన సందర్భాల్లో అర్హులైన కుటుంబ సభ్యులు దరఖాస్తు



చేసుకున్నా నెలల తరబడి పరిష్కారం కావడం లేదని తెలిపారు.సీఎంపీఎఫ్ సీకేర్ యాప్‌లో వివరాలు సక్రమంగా అప్‌డేట్ కాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (ఆర్‌పీపీఓ) కాపీలు అందకపోవడం కూడా పెన్షన్ల ప్రక్రియలో జాప్యానికి కారణమవుతోందని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న సీఎంపీఎఫ్ సమస్యలను గుర్తించి యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, బాజి సైదా, తిరుపతి, కొట్టే కిషన్‌రావు, అక్బర్ అలీ, రంగు శ్రీను, గందం సాంబశివరావు, ఎంఆర్‌సీ రెడ్డి, బుర్ర తిరుపతి, ఎంఏ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యా రంగానికి గద్దె శ్రీనివాస్ సేవలు స్ఫూర్తిదాయకం

పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యారంగంలో అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాధికారి శారద అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న అంతర్గాం మండలం పొట్యాల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాస్‌ను పెద్దపల్లి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఆమె శాలువాతో సత్కరించి అభినందించారు. పెద్దపల్లి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల విద్యాధికారి కొక్కెర సంగీత, రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం, పాలకుర్తి మండల విద్యాధికారి విమల, సెక్టోరియల్ అధికారి మల్లేశం గౌడ్, జీఈసీఓ కవిత, సైన్స్ అధికారి హనుమంతు, రామ్ రెడ్డి, జిల్లా విద్యాధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొని గద్దె శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం గద్దె శ్రీనివాస్ జిల్లా విద్యాధికారితోపాటు మండల విద్యాధికారులు, సిబ్బందికి స్వీట్లు తినిపించి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులకు పౌష్టికాహారమే ప్రాధాన్యం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పథకం అమలు

గోదావరిఖని,ప్రభాత వార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగా గోదావరిఖనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే పథకం ఉద్దేశాలను ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం-పోషణ-విద్య అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించడం ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందించడంతోపాటు చదువుపై ఏకాగ్రత పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆహార సమస్యల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనేదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా, దృఢంగా ఎదగడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతారని చెప్పారు. విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





పోషకాహారంపై అవగాహన కల్పించిన అంగన్వాడీ సిబ్బంది

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో బుధవారం అంగన్వాడీ కేంద్రం -1 లో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా జంక్‌ఫుడ్,ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యానికి పోషక విలువలు కలిగిన ఆహారం ఎంతో అవసరమని,జంక్‌ఫుడ్ ను అధికంగా తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై తల్లులకు వివరించారు.పిల్లలకు పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు,పప్పుధాన్యాలు,చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు.చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం కీలకమని తెలిపారు.ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి సింగిరెడ్డి మోహన్ రెడ్డి, గ్రామా పాలకవర్గం సభ్యులు, ఆశా కార్యకర్త, తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.అంగన్వాడీ టీచర్ సంధ్యారాణి,ఆయా సుజాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



బాహ్య మూల్యాంకనాన్ని పరిశీలించిన డీఈఓ..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 9వ తరగతి సమ్మేటివ్1 బాహ్య మూల్యాంకన ప్రక్రియను జిల్లా విద్యాధికారి ఏ.శారద బుధవారం పరిశీలించారు. మూల్యాంకన విధానాన్ని పరిశీలించి, పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ బాహ్య మూల్యాంకన కేంద్రంలో ప్రతిరోజూ 322 జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షల కమిషనర్ వి.హనుమంతు, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, క్యాంప్ ఆఫీసర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి.శ్రీనివాస్‌రెడ్డి, కె.లింగయ్య, తొమ్మిది మంది మూల్యాంకకులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త





అంతర్గాం ఎస్.ఐ.ని సన్మానించిన సర్పంచ్

అంతర్గాం, ప్రభాత వార్త : అంతర్గాం ఎస్. ఐ.గా ఇటీవల పదవి భాద్యత లు చేపట్టిన టి. ఉదయ్ కిరణ్‌ను బుధవారం టి.టి.ఎస్. అంతర్గాం సర్పంచ్, అబ్దుల్ కలాం ట్రస్ట్ చైర్మన్ ఆంబోతు రవి కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్. ఐ. కి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్‌లకు సహకరిస్తామని, గ్రామాభి వృద్ధికి సహకారం అందించాలని సర్పంచ్ రవి కుమార్ స్థానిక ఎస్. ఐ. ఉదయ్ కిరణ్‌ను కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అంతర్గాం యువకులు ఉన్నారు.

5 ఏళ్లలోపు చిన్నారులకు

ఆధార్ నమోదు సులభతరం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో ప్రత్యేక శిబిరం

రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో ఆధార్ నమోదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో 5 ఏళ్లలోపు చిన్నారులకు ఆధార్ నమోదు సులభతరం చేసేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో 2 రోజులపాటు ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపా రు. అక్టోబర్ 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ శిబిరం మొదటి రోజు బుధ వారం విజయవంతంగా కొనసాగిందని పేర్కొన్నారు. చిన్నారుల తల్లిదం డ్రులు, సంరక్షకులు శిబిరానికి హాజరై ఆధార్ నమోదు సేవలను వినియో గించుకున్నారని తెలిపారు. 5 ఏళ్లలోపు చిన్నారుల ఆధార్ నమోదు కోసం ఏర్పాటు చేసిన శిబిరం అక్టోబర్ 8న కూడా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. రామగుండం పరిధిలోని అర్హులైన చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలని సూచించారు. అర్హులైన తల్లిదండ్రులు అక్టోబర్ 8న రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగే శిబిరానికి హాజరై ఆధార్ నమోదు చేయించుకో వాలని సూచించారు.



ప్రత్యేకావసరాల పిల్లల బోధనకు గెస్ట్ ఎడ్యుకేటర్ల నియామకం

విద్యాశాఖ అధికారి జి. శారఈ నెల 10లోపు దరఖాస్తుల సమర్పణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలోని 11 పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న ప్రత్యేకావ సరాల పిల్లలకు విద్యాబోధన అందించేందుకు తాత్కాలిక పద్ధతిలో గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్లను నియమించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు. 5 నెలల కాలానికి చేపట్టనున్న ఈ నియా మకాలకు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. పీఎం శ్రీ రామగుండం, జడ్పీహెచ్ఎస్ కమాన్‌పూర్, జడ్పీహెచ్ఎస్ అప్పన్నపేట్, జడ్పీహెచ్ఎస్ పొత్కపల్లి, జడ్పీహెచ్ఎస్ ఏ క్లస్పూర్, టీజీడబ్ల్యూఆర్ ఈఐఎస్ మేడారం, టీజీడబ్ల్యూఆర్ఈఐఎస్ మల్లాపూర్, టీజీఎంఎస్ రామగుండం, టీజీఎంఎస్ జూలపల్లి, టీజీఎంఎస్ మల్యాల్ శ్రీరాంపూర్, టీజీడబ్ల్యూఆర్ ఈఐఎస్ మంథని పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ నెల 10లోపు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ధ్రువపత్రాలతో కూడిన దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాల కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లను సంప్రదించాలని జి. శారద సూచించారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది

చొప్పదండిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

రాష్ట్రంలో ఉన్నత స్థానంలో ఉంచుతా..

3.35 కోట్ల అభివృద్ధి నిధులతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన

అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం సమన్వయంతో ముందుకు సాగుతుందని, చొప్పదండి నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలబెడతానని అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మండలంలోని కొలిమికుంట నుండి మల్లిఖార్జున స్వామి ఆలయం మీదుగా మల్లన్నపల్లె వరకు 3.35 కోట్ల రూపాయల నిధులతో నూతన బిటి రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు శంకుస్థాపన చేశారు. అనంతరం కొలిమికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడంతో పాటు మండలంలోని లబ్ధిదారు లకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా



ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి రెండిటిని సమన్వయం చేసుకుంటూ పాలన సాగిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలబెడతామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొలిమికుంట గ్రామ సర్పంచ్ చొక్కల్ల తిరుపతి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పంజాల లక్ష్మణ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, చొక్కల్ల కనకయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, కనుమల్ల రాజశేఖర్, పిట్టల వెంకటేష్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమండ్ల గంగయ్య, వడ్లూరి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,మున్సిపల్ పాలక వర్గం, సింగిల్ విండో పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలక వర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపట్నం వెదురుగట్ట బ్రిడ్జికి మహర్దశ

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రూ.1కోటి 57 లక్షలు మంజూరు



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని భూపాలపట్నం నుండి వెదురుగట్ట వెళ్లే దారిలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన పాత బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ. 1కోటి 57 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా చొప్పదండి మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మండల ప్రజల తరపున ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని నెలలు గా ఈ బ్రిడ్జి కుంగిపోయి రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని, ముఖ్యంగా వరి, పత్తి పంటలను మార్కెట్ కు తరలించే రైతులకు నరకయాతనగా మారిందని ఆయన తెలిపారు.రైతుల కష్టాన్ని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతుల క్షేమం కోరే నాయకుడు ఎమ్మెల్యే సత్యం అని నియోజకవర్గ ప్రజల కోసం రైతు ల అహర్నిశలు కష్టపడే మనస్తత్వం గల నాయకుడు మేడిపల్లి సత్యం ఆని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ కొనియాడారు. రైతు బిడ్డగా రైతుల కష్టనష్టాలను తెలిసిన వ్యక్తిగా ఎమ్మెల్యే చొప్పదండి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, వారి నాయకత్వంలో చొప్పదండి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

పోషకాహారాలతోనే పుష్కలమైన ఆరోగ్యం

జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్

మల్యాల, ప్రభాతవార్త; అన్ని రకాల పోషకాహారలతోనే పుష్కలమైన ఆరోగ్యం లభిస్తుందని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ అన్నారు, బుధవారం మల్యాలలో జరిగిన ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయి అంగన్ వాడి పోషణ మాసం కార్యక్రమంలో మాట్లాడారు, మనం తినే ఆహారంలో అన్ని రకాల పోషకాలు వుండడం వలన వ్యాధుల బారిన పడకుండా వుంటారని, ముఖ్యంగా గర్భవతులు పోషకాలు గల ఆహారం తినడం వలన పండంటి ఆరోగ్య వంతమైన పిల్లలు పుడతారని ఫలితంగా మాత, శిశు మరణాల రేటు తగ్గించవచ్చునీ ఆయన అన్నారు, కార్యక్రమంలో పోషక విలువలు కలిగిన అనేక రకాల పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాల వంటి పలు రకాల ఆహార పదార్థాలను ప్రదర్శన నిర్వహించారు, అంతేకాకుండా, పోషణ మాసం సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు, కార్యక్రమంలో మల్యాల తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ స్వాతి, మల్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ వీరలక్ష్మి పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు, సర్పంచ్ జయ ప్రసాద్, మల్యాల ఐసీడీఎస్ సూపర్వైజర్ లు శారద, జానకి, సుధారాణి, ఉమ, మహేశ్వరి, జ్యోతి, పోషణ అభియాన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ లక్ష్మణ్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రావణ్, ఐసీపీఎస్ కోఆర్డినేటర్ సురేష్, మిషన్ శక్తి కోఆర్డినేటర్ కొండయ్య, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు,





కరెంట్ కోతలపై బీఆర్ఎస్ నిరసన

ఎండిపోతున్న పంటలను కాపాడాలి .. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర,ప్రభాతవార్త: రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం గంగాధర చౌరస్తా లో నిరసన, ధర్నా నిర్వహించారు. నియోజకవర్గంలోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వరి పంట పొట్ట దశకు చేరుకున్న సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. రైతులు కష్టపడి సాగు చేసిన పంటలను నీరు అందించి కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విద్యుత్ కోతలు విధించడం సరికాదన్నారు. పంటలు ఎండిపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని కోరారు. రైతులకు తక్షణమే 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే గ్రామాల వారీగా విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడిస్తామని హెచ్చరిం చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద కూడా ఆందోళనలు చేపడతామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

గర్భిణీ స్త్రీలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి

చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:గర్భిణీ స్త్రీలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, పైగా మార్కెట్లో దొరికే ఖరీదైన వాటిని తీసుకోకుండా, ఇంట్లోనే పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తయారు చేసుకొని వాడుకోవాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చొప్పదండి మున్సిపల్, మెప్మా, ఐసిడిఎస్ ల ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, ఐ సి డి ఎస్ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు. చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, కొత్త సుమలత గంగారెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి, టిఎంసి అనిత, అంగన్వాడి సూపర్వైజర్ సుధారాణి, మ్రస్త్, హెల్త్ సూపర్వైజర్ సునీత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని, హెల్త్ సూపర్వైజర్ శ్రీదేవి, మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు

చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



చొప్పదండి,ప్రభాతవార్త: మండలంలోని భూపాలపట్నం నుండి వెదురుగట్ట వెళ్ళు దారిలో ఉన్న ఏళ్ల తరబడి శిథిలావస్థకు చేరి కుంగిపోయిన బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి 157 లక్షల రూపాయల నిధులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు చేయించినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీని వాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మా ణానికి సంబంధించి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోవు రోజుల్లో వారి నాయకత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



లక్ష రూపాయల విలువ చేసే వస్తువులు

ప్రాథమిక పాఠశాల చాకుంటకు దాతల సహకారం

చొప్పదండి,ప్రభాతవార్త: మన భారతీయ సంస్కృతిలో దానం ధర్మం కు ఎంతో ప్రాధాన్యత ఉంది. దాతలు అందించిన ప్రతి వస్తువు ప్రభుత్వ గ్రామీణ, తెలివైన చురుకైన విద్యార్థుల జీవితాల్లో కాంతి కిరణం పుంజం లాంటి వెలుగును నింపుతుంది. వారి భవిష్యత్తుకు బాటలు వేస్తుందటంలో సందేహం లేదు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లు, దానం చేయని చేతులు కాయలు కాయని చెట్లు అన్నట్లు ప్రతి మనిషికి ఎంతో కొంత దాన గుణం ఉంటుంది. మనం కప్పుకున్న శాలువా రోడ్డు పక్కన పడుకున్న పేదవాడికి ఒక దుప్పటిగా ఉపయోగపడుతుంది. అన్నట్లు చాకుంట ప్రభుత్వ పాఠశాల గురించి అడగగానే ఎంతో పెద్ద మనసుతో దాదాపు లక్ష రూపాయల విలువ చేసే వివిధ వస్తువులను విరాళాలు ఇచ్చిన ప్రతి దాతకు నిరుపేద విద్యార్థులు రుణపడి ఉంటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ పురం మాధవి రాజేశం మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు ఇంత పెద్ద సహాయం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల విద్యాధికారి జి జ్యోతి మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న విద్యార్థులకు ఇన్ని సౌకర్యాలు కల్పించిన దాతలకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీవాణి, హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు రామ్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిత, ఉపాధ్యా యులు సుజాత, స్వప్న సిఆర్పి సురేందర్ పాఠశాల సిబ్బంది కొమర య్య, మనోజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం నేడు చివరి తేదీ

చొప్పదండి, ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ(గర్ల్స్)లో పనిచేయుటకు అర్హత కలిగిన స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు జై శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక బీఈడి (స్పెషల్ బీఈడి) అర్హత కలిగి, ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈ నెల 8 ఉందని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నవంబర్ 26 నుండి మార్చి 27 వరకు 5 నెలలు ప్రతినెల 16,500 గౌరవేతనం ఉంటుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సదా అవకాశాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకొని లాభి పొందాలని శ్రీనివాస్ కోరారు.

నీలోజిపల్లిలో పాఠశాల సౌకర్యాలకు ప్రాధాన్యత

ప్రాథమిక పాఠశాల సమీపంలోని బోరుకు నూతన మోటార్, స్టార్టర్ ఏర్పాటు

సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తక్షణ చర్యలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

నీలోజీ పల్లి గ్రామ అభివృద్ధితో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామ పంచాయతీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా నీలోజిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న బోరుకు నూతన మోటార్‌తో పాటు నూతన స్టార్టర్‌ను ఏర్పాటు చేశారు.పాఠశాల అవసరాలకు వినియోగించే బోరు మోటార్‌లో సమస్య ఏర్పడిన విషయం గుర్తించిన వెంటనే సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి స్పందించి, సంబంధిత సిబ్బందితో మాట్లాడి కొత్త మోటార్, కొత్త స్టార్టర్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో పాఠశాలలో నీటి అవసరాలకు సంబంధించిన ఇబ్బందిని పరిష్కరించారు.గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలకే పరిమితం కాకుండా.. పాఠశాలలు, విద్యార్థుల సౌకర్యాలు, ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక వసతిని మెరుగుపరచడమే నిజమైన అభివృద్ధి అనే దృక్పథంతో గ్రామ పంచాయతీ ముందుకు సాగుతోందని సర్పంచ్ తెలిపారు.నీలోజిపల్లి గ్రామంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను



గుర్తించడం, సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ప్రాంతంలో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ, పాఠశాలలు మరియు విద్యార్థుల అవసరాలకు ప్రత్యేక శ్రద్ధ కొనసాగిస్తామని తెలిపారు.గ్రామ ప్రగతిలో ప్రతి సమస్య ముఖ్యమే.. విద్యార్థుల సౌకర్యం విషయంలో మరింత బాధ్యతతో ముందుకు సాగుతాం" అని సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

అందుబాటులో ఉండాలి.. మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఓపీకి వచ్చే రోగుల సంఖ్య, అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ పీహెచ్‌సీలోని ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది, ఇన్‌పేషెంట్ గదులు, ఫార్మసీతో పాటు ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను పరిశీలించి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం ఏఎన్ఎంలతో మాట్లాడిన కలెక్టర్.. క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎన్‌సీడీ స్క్రీనింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి



అవసరమైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై కూడా దృష్టి సారించాలని సూచించారు.వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా సేవలందించాలని, ఆసుపత్రి ఆవరణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కబడ్డీ దిగ్గజం సోమినేని బాలుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా సత్కారం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన జాతీయస్థాయి కబడ్డీ క్రీడాకారుడు సోమినేని బాలుకు రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు.సోమినేని బాలు ఎన్నో సంవత్సరాలుగా కబడ్డీ క్రీడకు సేవలందిస్తూ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడ కబడ్డీ పోటీలు జరిగినా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించడం ఆయనకు అలవాటుగా మారింది. ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 సార్లు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు.1993లో డిగ్రీ చదువుతున్న సమయంలో కాకతీయ యూనివర్సిటీ తరఫున జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని, తమిళనాడు రాష్ట్రంలోని పేరుంబుదూర్‌లో జరిగిన పోటీల్లో తన ప్రతిభను చాటుకున్నారు. కబడ్డీ రంగంలో చేసిన సేవలను గుర్తించి మంత్రి పొన్నం



ప్రభాకర్ చేతుల మీదుగా మెమెంటో అందుకోవడం పట్ల సోమినేని బాలు హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా విజయవంతం కావడం పట్ల బాలు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో వేములవాడలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సోమినేని బాలు కోరారు.



ఆటో యూనియన్ అధ్యక్షుడికి సన్మానం

చందుర్తి : ప్రభాతవార్త

వేములవాడ ఆటో యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికైన చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ను చందుర్తి సింగల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో యూనియన్ అధ్యక్షునిగా భారీ మెజార్టీతో గెలుపొందిన శ్రీనివాస్ గౌడ్ ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ ప్రభుత్వ మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య నాయకులు పసుల ప్రణయ్.లాండే సత్తయ్య, పసుల సంతోష్. ఎండీ.నదీమ్. గసికంటి సంతోష్. సురేష్ తదితరులు పాల్గొన్నారు

యువజన సంఘాల పక్షాన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం కు క్రీడా మినీ స్టేడియం 12 కోట్ల తో మంజూరు చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మల్కాపూర్ గ్రామ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల కు మేలు చేసిన మహోన్నత నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమి శెట్టి భూమిరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.





భీమన్న సేవలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాల మాయాదేవి

వేములవాడ ప్రభాతవార్త

:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాల మాయాదేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ముందుగా భీమేశ్వర వసతి గృహానికి చేరుకున్న బాల మాయాదేవికి వేములవాడ ఆర్డీవో కుమారి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.కుటుంబ సభ్యులతో కలిసి భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కు చెల్లించుకున్నారు. దర్శనానంతరం అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తతే ఆయుధం



వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ జాగరుక్త దివస్ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలను అరికట్టాలంటే ప్రజల్లో అప్రమత్తత, అవగాహన ఎంతో అవసరమని ఆయన సూచించారు.ప్రస్తుతం ఆర్థిక మోసాలతో పాటు సోషల్ మీడియా ఆధారిత సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఎస్ఐ తెలిపారు. ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని, నమ్మకం కలిగించిన అనంతరం వ్యక్తిగత వివరాలు, ఫొటోలు సేకరించి వాటిని మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడటం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి నేరాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు.సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, బ్యాంకు వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, ఫేక్ లింకులు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, గిఫ్ట్ ఆఫర్లు, లక్కీ డ్రాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.అత్యాశ, భయం, అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. లోన్ యాప్స్, షేర్ మార్కెట్ మోసాలు, ఏపీకే ఫైల్స్, కొరియర్ మోసాలు, క్రెడిట్ కార్డు, మ్యూటిమోనీ, లాటరీ, గిఫ్ట్, మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్, సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే భయపడకుండా 1930కు ఫోన్ చేసి, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బును నిలిపివేసి తిరిగి పొందే అవకాశం పెరుగుతుందని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండటం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలు ఇవ్వకపోవడం ద్వారా సైబర్ నేరాలను చాలా వరకు నివారించవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు.

వన్యప్రాణుల కాపాడటంలో ప్రజలు భాగస్వాములు కావాలి

మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్
వన్యప్రాణుల వారోత్సవాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు
ముత్తారం, ప్రభాతవార్త:

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడి సమిష్టి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ పేర్కొన్నారు. బుధవారం ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో మంథని, పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్‌ల అటవీ సిబ్బంది ముత్తారం పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టారు. గ్రామాన్ని చుట్టుముట్టి నిర్వహించిన ఈ తనిఖీల్లో 2 వేట వలలు, 20 ఉచ్చులు, 1 ఇనుప బోను, 2 కిలోల బైండింగ్ వైర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల్లో చెట్లను అక్రమంగా నరికివేయడం, వన్యప్రాణులను వేటాడటం చట్టప్రకారం నేరమని తెలిపారు. అటవీ వనరులు, వన్యప్రాణుల పరిరక్షణలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. వన్యప్రాణుల వేటకు పాల్పడే వారిని గుర్తిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల, దర్యాపూర్‌ను సందర్శించి విద్యార్థులు, సిబ్బందితో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఆ తర్వాత అడవి శ్రీరాంపూర్ బీట్ కంపార్ట్‌మెంట్ నంబర్ 444లోని రిజర్వ్ ఫారెస్ట్‌లో ట్రెక్కింగ్ చేపట్టారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించి వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు ఎం. వినయ్ నాయక్, టి. సతీష్ కుమార్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు పి. దేవదాస్, ఎన్. రమేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎం. నరసయ్య, హెచ్. మంగీలాల్, ఎస్.డి. రహిమతుల్లా, ఎం.డి. అమీర్‌ఉద్దీన్, ముదస్సర్ షా ఖాన్, నహీదా పర్వీన్, ఎం. రవి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కె. పవన్ కుమార్, ఎం. శ్రీకాంత్, ఎస్. మేఘ రాజు, కె. తిరుపతి, పి. రంజిత, ఎస్. శ్రావంతి, ఎ. మాధురి, ఎస్. ప్రదీప్, ఫీల్డ్ బయాలజిస్ట్ ఎం. చంద్రకాంత్ పాల్గొన్నారు.

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

ముత్తారం మండల వ్యవసాయ అధికారి జే. అనూష
మచ్చుపేటలో బంతి పూల తోట పరిశీలన
ముత్తారం, ప్రభాతవార్త:

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జే. అనూష తెలిపారు. అవతారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో రైతు పందుల రాజయ్య సాగు చేస్తున్న బంతి పూల తోటను ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకుని అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. దసరా, దీపావళి వంటి పండుగల సమయంలో బంతి పూలకు ఉండే డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి రైతు రాజయ్య ప్రణాళికాబద్ధంగా సాగు చేపట్టడం అభినందనీయమని



పేర్కొన్నారు. మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూరగాయలు, పూల తోటలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటి లభ్యత, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి. శశిధర్, రైతులు బగ్గని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్లు
రామగిరి ప్రభాతవార్త

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.వారు బుధవారం సింగరేణి రామగుండం3 ఏరియా లోనీ ఓసిపి1, ఓసిపి2 ఉపరితల గనులను సందర్శించి, నడుస్తున్న పనులను పరిశీలించారు.వారికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు స్వాగతం పలికారు. అనంతరం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా, జిడికె10 గని పనుల పురోగతి, మొదలగు అంశాలపైచర్చించారు.తదుపరి ఓసిపి1, ఓసిపి2 ఉపరితల గనులను సందర్శించారు. జీడీకే 10 వ గని వద్ద నడుస్తున్న విస్తరణ పనులను, యంత్రాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను



పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని, బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫ్యాటింగ్, జె. రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజినీర్లు జ్ఞాన సంబంధం, ప్రకాష్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, అఫ్సర్ పాషా, కె.ఐలయ్య, మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్, లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించిన డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్)

రామగిరి ప్రభాతవార్త

నిర్దేశించిన సమయంలో 4వ ప్యానెల్ లాంగ్ వాల్ పనులను పూర్తి చేయలని డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.వారు బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మాట్లాడుతూ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పూర్తి చేసినందుకు గాను అందులోభాగస్వాములు అయిన వారికి అభినందనలు తెలిపారు. 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి, భద్రత పై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. భద్రత తో నిర్దేశించిన సమయంలో 4వ ప్యానెల్ పనులను పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.అలాగే వెన్సర్ కంపెనీ పనుల పురోగతి పై చర్చించారు.వారితో పాటు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర



మధుసూదన్, కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ కె.యాదయ్య, ఎస్టోటుజిఎం బండి సన్యారాయణ, ఏరియా ప్రాజెక్ట్ ఇంజినీర్ దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ బాలరాజు, మేనేజర్ పెంచలయ్య, వెన్సర్ కంపెనీ అధికారులు రాజన్న, చక్రవర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంథని వార్త

చిన్నారులే భావి సమాజానికి బలమైన పునాది



బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏట సంపత్

అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పలుకుల పంపిణీ
ముత్తారం, ప్రభాతవార్త:

చిన్నారులే భావి సమాజానికి బలమైన పునాదని, చిన్నారులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ సేవలో ముందుండాలని బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏట సంపత్ ఆకాంక్షించారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి అంగన్వాడి సెంటర్4లో విద్యార్థులకు ఏట సంపత్ పలుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ప్రజలకు సేవ చేయాలని సూచించారు. సమాజంలో కేవలం ఒక వ్యక్తిగా కాకుండా వ్యవస్థగా ఎదిగి ప్రజలకు ఉపయోగపడే విధంగా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. కులాలు, మతాలకు అతీతంగా అందరినీ సమానంగా గౌరవిస్తూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తిరుమల, సహాయకురాలు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

మచ్చుపేటలో గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మత్తులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని మచ్చ పేట గ్రామంలో మిషన్ భగీరథ పైప్లైన్ పనుల కారణంగా, వర్షాల వల్ల రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా విషయాన్ని గుర్తించిన సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్ స్పందించారు. ఈ మేరకు బుధవారం గుంతలు పడ్డ రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేయించారు. గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేయడం జరుగుతుందన్నారు. సమస్యను తెలుసుకొని పనులు చేయించిన సర్పంచ్ కు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు బియ్యం అందజేత

రామగిరి ప్రభాతవార్త



కమాన్‌పూర్ గ్రాపంచాయతీ పరిధిలో మల్యాల పోచాలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా లయన్స్ క్లబ్ ఆఫ్ వైస్ ప్రెసిడెంట్ సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ బుధవారం వారి కుటుంబ సభ్యులనుపరామర్శించారు.మృతుడు పోచాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని 25 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సభ్యులు దండె తిరుపతి, వార్డు సభ్యులు మిట్ట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సుందరగిరిలో బతుకమ్మ పాట చిత్రీకరణ

తెలంగాణ సింగర్ కనుకవ్వ పాట 2026

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర జానపద గాయకురాలు కనకవ్వ బతుకమ్మ 2026 వీడియో పాట చిత్రీకరణలో భాగంగా విచ్చేయడంతో గ్రామం లో సందడి వాతావరణం నెలకొంది. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రూపొందిస్తున్న శ్రీ ఫిల్మ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో ఖిబతుకమ్మ 2026ఖి ప్రత్యేక జానపద గీతం వీడియో చిత్రీకరణ సుందరగిరిలోని ప్రకృతి రమణీయ ప్రాంతాల్లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ పాటలో కనుకవ్వకు తోడుగా ఖిజబర్దస్త్ఖి ఫేమ్ నటి యోధ నటించారు. కనకవ్వ, యోధల సందడితో గ్రామంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.గ్రామానికి విచ్చేసిన కళాకారులకు సర్పంచ్ జంగ శిరీష, పాలకవర్గం గ్రామ ప్రజల స్వాగతం పలికారు. సింగర్ కనకవ్వను, వీడియో చిత్రీకరణను ప్రత్యక్షంగా తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఖిశ్రీ ఫిల్మ్ మ్యూజిక్ఖి సమర్పణలో రూపుదిద్దుకుంటున్న ఈ పాటను బాషం పోచవ్వ,



ఎ నాగేశ్వరమ్మ నిర్మించగా, ఎ అశోక్ సహ నిర్మాతగా వ్యవహరించారు. దర్శకత్వం, ఛాయాగ్రహణం (డిఓపి), కూర్పు (ఎడిటింగ్) బాధ్యతలను అరుణ్ కొలుగూరి నిర్వహించారు. పాలోజీ గంగాచారి సాహిత్యం అందించగా, వెంకట్ అజ్మీర్ సంగీతాన్ని సమకూర్చారు. సన్ని గణేష్ నృత్య దర్శకత్వం వహించారు. అంజి, చిరంజివి, రవి నటించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, మాజీ ఫాక్స్ చైర్మన్ రమణారెడ్డి,రిటైర్ టీచర్ చీకోటి రమణయ్య, పంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులు ఆవుల శ్రీనివాస్, బొల్లబత్తిని మహేష్, బరిగెల మహేందర్, రెడ్డి శ్రీనివాస్, నల్లగోని సురేష్ తదితరులు ఉన్నారు.

యువత పై డ్రగ్స్ ప్రభావం పోస్టర్ ఆవిష్కరణ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా తౌటు రాజు నిర్మాతగా, మడుపు శ్రీనివాస్ దర్శకత్వంలో యువత పై డ్రగ్స్ ప్రభావం వాటి నిర్మూలన మీద చిత్రీకరించిన లఘు చిత్రం ఒక్క అడుగు, తెలంగాణ లో బతుకమ్మ సంస్కృతి గూర్చి తెలిపే బతుకమ్మ తల్లి చిత్రాల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత నటులు తౌటు రాజు, దర్శకులు మడుపు శ్రీనివాస్, రోషన్, రజాక్, అజయ్, మహేందర్, దేవేందర్ రెడ్డి, బోడిగే రాజు, పిట్టల రమేష్ జాల



రాములు మొదలగు నటులతో బాటు కొండాపూర్ సర్పంచ్ మార్క రాజకుమార్, ఉప సర్పంచ్ బింగి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.చిత్ర బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు

విద్యార్థులను అభినందించిన మంత్రి పొన్నం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి గ్రామంలోపల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఇంగ్లీష్ ఎలాంటి తప్పులు లేకుండా చదివారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అందుకు గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీచు సత్యనారాయణ రెడ్డి, ఆర్డీవో షర్మిల, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్,



హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో రామ్మోహన్, మండల విద్యాధికారి జయప్రద,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూభారతి సర్వేకు రైతులు సహకరించాలి

మానకొండూర్ తాహసిల్దార్ విజయకుమార్

మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి సర్వేకు రైతులు సహకరించాలని మానకొండూర్ తహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మద్దికుంట గ్రామంలో భూ భారతి సర్వే పై గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మద్దికుంట గ్రామంలో ప్రభుత్వ భూమి 136 ఎకరాల ఉందని తెలిపారు. భూమి సర్వే చేసిన అనంతరం స్మార్ట్ ఫోన్ ద్వారా బార్ కోడ్ పై క్లిక్ చేస్తే పూర్తి వివరాలు కనిపించనున్నాయని



తెలిపారు. సర్వేలో గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిల్లా శ్రీధ ర్, ఆర్ఐ ప్రీతి, పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్, ఏఎన్ఎం, ఏ డబ్ల్యూ టి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు

పల్లె పల్లె కు ప్రజా పాలనలో రోజంతా పర్యటన

మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లో బుధవారం అయిదు గ్రామాల్లో జరిగిన పల్లె పల్లె కు పొన్నం అన్న, పల్లె పల్లె లో ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటన తరువాత ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభలో ప్రజా సమస్యలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు శాఖా పరమైన సూచనలు, సలహాలు, మెళుకువలు, జాగ్రత్తలు ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ త్వరలో పూర్తి కాబోతున్న నాలుగు లైన్ల ప్రధాన రహదారి పనులకు అందరూ సహకరించాలని, బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, నిర్మించుకోవటానికి భూమి లేని వారికి ప్రభుత్వ స్థలం ఇచ్చేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలన్నారు. ప్రతి కుటుంబం స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలని, కుట్టు మిషన్ల పథకాన్ని ఉపయోగించు కోవాలన్నారు. మెదటి విడుతలో మంజూరు కాబడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబందించిన బిల్లులు ఇవ్వడం లో



ఎటువంటి జాప్యం జరగలేదని, అతి త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితా కూడా రాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత శాఖ అధికారులు, తహసీల్దార్ కనుకయ్య, ఎంపీడీఓ రామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, పాక్స్ చైర్మన్ చిటుమల్ల రవీందర్, సర్పంచ్ లు బోయిని రమేష్, ఒంటెల కిషన్ రెడ్డి, సాంబారి భారతమ్మ, పీచు సత్యనారాయణ రెడ్డి, గోగురి లక్షి మ్మ, పాక్స్ డైరెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, జీపీవో లు, ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు, పాలక వర్గం సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



ఇంకుడు గుంతల పనులు వేగవంతం చేయాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:

భూగర్భ జలాల పెంపునకు చేపడుతున్న వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ పనులను అక్టోబర్ 31లోగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గౌతంరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పెగడపల్లి ఎంపీపీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి గ్రామపంచాయతీలో భూగర్భ జలాల పెంపునకు అవసరమైన ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ పనులను ప్రాధాన్యంతో చేపట్టాలని సూచించారు. మండలానికి 1,200 వ్యక్తిగత ఇంకుడు గుంతల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. లక్ష్యాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.వీబీ-జీ రామ్‌జీ పథకంలో ప్రతి కూలీకి 125 రోజుల పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని, కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. పనుల పురోగతిపై అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు.సమావేశంలో ఎంపీవో శశికుమార్‌రెడ్డి, ఏపీవో బి. అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



ముగిసిన ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు

ధర్మపురి,ప్రభాతవార్త

.హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. హార్ట్ ఫుల్ నెస్ సంస్థ జోనల్ కోఆర్డినేటర్ లక్షీ మ్మనారాయణ శాస్త్రి మూడు రోజులుగా శిక్షకులకు ధ్యాన సాధన ద్వారా కలిగే లాభాలను వివరించారు. ప్రతిరోజు రెండుసార్లు ధ్యానం చేయాలని, ధ్యానం ద్వారా మనసులో ఉన్న మలినాలు తొలగిపోతాయని బోధించారు. ఎన్నో రకాల సమస్యలకు మానసిక ఆలోచనలే కారణమని, వాటిని నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చివరగా లక్షీ మ్మనారాయణ శాస్త్రిని ధ్యాన శిక్షకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రోటరీ క్లబ్ చార్టర్డ్ అధ్యక్షులు మంచాల కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్షి మ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు జక్కు పద్మ, సంగనభట్ల సంతోషి, హార్ట్ ఫుల్ నెస్ సభ్యులు పాల్గొన్నారు.

. పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ: డాక్టర్‌కు అందజేసిన పోలీసులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త



:బొమ్మకల్ గ్రామంలోని చల్మెడ మెడికల్ ఆస్పత్రి విద్యార్థి డాక్టర్ సాయి ప్రకాశ్ ఇటీవల తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు రంగంలోకి దిగారు. సి.ఇ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో ఫోన్‌ను ట్రేస్ చేసి, పెద్దపల్లిలో రికవరీ చేశారు.స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్‌ను రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి బాధితుడు సాయి ప్రకాష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఫోన్ రికవరీలో ప్రతిభ కనబరిచిన టెక్నికల్ టీమ్ కానిస్టేబుళ్లను ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అభినందించారు.

దేశాభివృద్ధి సంకల్పంలో
ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ
పెద్దపల్లి పట్టణంలో సేవా జ్యోతి యాత్ర భారీ బైక్ ర్యాలీ

పెద్దపల్లి, ప్రభాతవార్త: దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ, సుపరిపాలన ప్రస్థానాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా పెద్దపల్లి పట్టణంలో సేవా జ్యోతి యాత్రభారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మూగ జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత సిరి ఫంక్షన్ హాల్‌లో నరేంద్ర మోదీ వికసిత్ భారత్‌పై చేసిన ప్రసంగాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎలఈడీ తెరపై వీక్షించారు. అనంతరం సిరి ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా పెద్దపల్లి బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మూగ జయశ్రీ మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల సంక్షేమం, సుపరిపాలన, దేశ అభివృద్ధి కోసం ప్రధాని చేస్తున్న కృషిని ప్రజలకు వివరించడమే సేవా సంకల్ప్ అభియాన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే వికసిత్ భారత్ లక్ష్యమని, ఈ మహా సంకల్పంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి పౌరుడు



భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్‌లో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, యాత్రలు ప్రజల్లో దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, హరిత ఇంధనం, సౌర ఇంధనానికి ప్రాధాన్యం ఇవ్వడం, స్వయం సమృద్ధి దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రక్షణ రంగం నుంచి నిత్యావసర వస్తువుల వరకు దేశీయ తయారీని పెంచడంతోపాటు వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దొంగ ఓట్లకు అడ్డుకట్ట వేయడానికే ప్రత్యేక సమగ్ర పునఃపరిశీలన ప్రక్రియ చేపట్టామని, నిజమైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగదని బీజేపీ నేతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి నాగపూర్ రాజమౌళి గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుగ్యాల ప్రదీప్ కుమార్, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో
పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించాలి

ఎఫ్ఏక్యూ ప్రమాణాలపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలి
: అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఖరీఫ్-2026 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వసతులు, పరికరాలు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. మండలాల వారీగా పంట కోతల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని కొనుగోలు కేంద్రాలను దశలవారీగా ప్రారంభించాలని తెలిపారు. రైతులకు అవసరమైన సౌకర్యాలు కేంద్రాల్లో ముందుగానే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ధాన్యం నాణ్యత విషయంలో ఎఫ్ఏక్యూ ప్రమాణాలపై రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తీసుకువచ్చేలా వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో ప్రచారం



చేపట్టాలని సూచించారు. గన్నీ సంచులు, ఇతర అవసరమైన సామగ్రి కొరత రాకుండా పౌరసరఫరాల శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే పరికరాలను క్షేత్రస్థాయిలో ముందుగానే తనిఖీ చేసి, అవి సక్రమంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు కొనుగోలు ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, పరికరాల వినియోగంపై అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎస్‌డబ్ల్యూసీ ప్రాంతీయ మేనేజర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే

ఆర్టీసీ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్, టీఎంయూ కూటమిని గెలిపించండి.
సిపిఐ సీనియర్ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో పనిచేస్తున్న కార్మికుల,ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఆర్టీసీ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్,టిఎంయూ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆర్టీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కరీంనగర్ లోని ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ వద్ద సిరిసిల్ల, వేములవాడ,జోనల్ వర్క్ షాప్ కార్మికులతో చాడ వెంకటరెడ్డి కార్మికులతో కలిసి ప్రచారం నిర్వహించారు.అనంతరం ఫిలిం భవన్ లో జరిగిన కరీంనగర్,వన్,టూ డిపోల కార్మికుల సమా ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. శుక్రవారం రోజున ఆర్టీసీ ఎన్నికలు జరగనున్నా యి. కార్మికుల చిరకాల కోరిక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,అన్ని విభాగాల కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కావాలంటే,నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతున్న ఎంప్లాయిస్ యూనియన్ అలాగే టీఎంయూ కూటమి గెలవాల్సిన అవశ్యకత ఉందని, ప్రశ్నించే గొంతుకలను గెలిపించడం



ద్వారానే ప్రభుత్వం కార్మికుల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, మంద సుదర్శన్, ఎంప్లాయిస్ యూనియన్,టీఎంయూ కూటమి నాయకులు బెజ్జంకి కాళిదాసు, కొమురయ్య, ఏ.వి.ఆర్.రెండ్డి.ఏం.ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

జూడో పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త : తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70వ రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి జూడో పోటీల్లో పారమిత విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బాలుర అండర్17 విభాగంలో 10వ తరగతి విద్యార్థులు ఎ. శష్విత్ రెడ్డి (81 కేజీలు), వి. కుషాల్ (90+ కేజీలు) ప్రథమ స్థానాల్లో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరు హన్మకొండలో



జరగనున్న రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, కె. హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ చాటి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రబీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. రాజు, గోలి సుధాకర్ పాల్గొన్నారు.



రైల్వే హాస్పిటల్ సందర్శించిన
చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్

అంతర్గాం, ప్రభాత వార్త : రామగుండం పట్టణం లోని రైల్వే స్టేషన్ సమీపాన గల రైల్వే హాస్పిటల్ ను బుధవారం సికింద్రాబాద్ డివిజన్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ నారాయణ స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ పరిసరాలను పరిశీలించి రైల్వే కార్మికులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక వైద్యుడు దీరజ్ కుమార్ ను ఆదేశించారు. అనంతరం సి.ఎం.ఎస్. ను కలిసిన మజ్దూర్ యూనియన్ ఎస్. సి. ఆర్. ఎం. యు. నాయకులు స్థానిక రైల్వే హాస్పిటల్‌లో మహిళా డాక్టర్ ను నియమించాలని,కార్మికులు సౌకర్యం కొరకు అంబులెన్సు ఏర్పాటు చేయాలనీ, రైల్వే కార్మికుల కాలనీలలో దోమల మందును పిచికారి చేయించాలని, వ్యాధి తీవ్రతను బట్టి గోదావరిఖని హాస్పిటల్‌లో చికిత్స పొందుటకు గోదావరిఖని హాస్పిటల్ లను రిఫరల్ లిస్ట్ లో చేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.అనంతరం మజ్దూరు యూనియన్ ఆధ్వర్యంలో సి. ఎం. ఎస్. నారాయణ స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెల్త్ ఇన్ స్పెక్టర్ రాజిరెడ్డి, యూనియన్ చైర్మన్ రామా రావు, సెక్రటరీ ఓ. వై. స్వామి, నాయకులు రాథోడ్ ఆనంద్, మోజస్, రామ రాజు, రఘు, ప్రవీణ్, బాల కృష్ణ, అన్సారి, నిత్య దుర్గా, ఉమా మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



వసతిగృహాన్ని తనిఖీ చేసిన అధికారులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యం రవీందర్ , సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎల్ వెంకట స్వామి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వము నుండి పంపిణీ చేసిన ఉచిత మెటీరియల్స్‌ను సక్రమంగా అందుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి నోట్ బుక్స్, కార్పెట్ , బెడ్ షీట్, షూస్, చెప్పులు, ప్లేట్, గ్లాస్, కటోర, స్కూల్ బ్యాగ్, ట్రంక్ బాక్స్ నెలకి 200 రూపాయలు ఉచితంగా వస్తున్నందున విద్యార్థులను వసతి గృహంలో చేర్పించి అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని ఆయన కోరారు . ప్రతి రోజు వసతి గృహంలో టిఫిన్స్, స్నాక్స్, ఎగ్స్, చికెన్,అరటి పండు, మెనూ ప్రకారం ఇస్తున్నారో లేదో విద్యార్థులను అడిగారు తరువాత వసతి గృహంలోని వివిధ రకాల రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో , వసతి గృహ సంక్షేమ అధికారి సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీపీసీ రామగుండం ఈడిగా
ఫైజ్ తయ్యాబ్ బాధ్యతలు స్వీకరణ

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ విభాగం అధిపతిగా కార్యనిర్వాహక సంచాలకుడు ఫైజ్ తయ్యాబ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మూడు దశాబ్దాలకు పైగా ఎన్టీపీసీలో అనుభవం ఉన్న ఆయన కార్యకలాపాలు, బొగ్గు గనులు, భూసేకరణ, ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్వహణ విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు.1990లో శిక్షణార్థి అధికారిగా ఎన్టీపీసీలో చేరిన ఆయన కహల్‌గావ్, పత్రాతు, పక్రీ బర్వాది హ్, కెరండారి, లారా, దర్లిపల్లి తదితర ప్రాజెక్టుల్లో పనిచేశారు. ఆయన అనుభవంతో రామగుండం, తెలంగాణ విభాగంలో ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్వహణ సామర్థం మరింత మెరుగుపడుతుందని అధికారులు పేర్కొన్నారు. తయ్యాబ్‌కు ఉద్యోగులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.



పలు అభివృద్ధి పనుల పరిశీలన

.. ఉపాధి హామీ పై సమీక్ష సమావేశం.

.గ్రామీణాభివృద్ధి పనులను వేగవంతం చేయాలి:

అదనపు జిల్లా అధికారి మదన్ మోహన్.

బీర్ పూర్ ప్రభాత వార్త

.మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి, కూలీల హాజరు శాతాన్ని గణనీయంగా పెంచాలని జగిత్యాల జిల్లా అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మదన్ మోహన్ సూచించారు. బుధవారం ఆయన బీర్పూర్ మండల పరిధిలోని తుంగూర్ గ్రామ పంచాయతీలో విబిజి రామ్ జి పథకం కింద నిర్మిస్తున్న వ్యవసాయ కుంట పనులతో పాటు పంచాయతీ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ !! ప్రతీ గ్రామంలో



ఉపాధి హామీ పనులు వేగవంతం కావాలని, కూలీలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా చైతన్యం కల్పించాలని ఆదేశించారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఈ పనుల పరిశీలన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమేష్,మండల పంచాయతీ అధికారి మధుసూదన్,గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు, ఉప సర్పంచ్ శీలం లింగన్న పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ మరియు ఉపాధి హామీ అధికారి స్వప్న మరియు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు



..ఎన్‌హెచ్63 భూసేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించిన

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జాతీయ రహదారి ఎన్‌హెచ్63 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.తి ప్పన్నపేట (16), అనంతారం ((03), పోరండ్ల ((02), తాటిపల్లి (03), తిమ్మాపూర్ (22) రాయపట్నం (68) కోరుట్ల (2), మేడిపల్లి (04) గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 120 మంది అవార్డుదారుల (అవార్డును) కేసులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.అలాగే, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు, రికార్డులు, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ జేసెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, న్యాయవాదులు, భూసేకరణ బాధిత రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

తాటిపల్లి గ్రామంలో ఘనంగా పోషణ మాస ఉత్సవం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ మాస ఉత్సవాన్ని గ్రామ సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి,ఉప సర్పంచ్ వంగరి మాధురి ల ఆధ్వర్యంలో,అసిస్టెంట్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశ్రీ సమన్వయంతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజశ్రీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని,ప్రతిరోజూ తీసుకునే ఆహారంలోసంపూర్ణపోషకవిలువలు ఉన్న రాగులు ,జొన్నలు, సజ్జలు, మినుములు ,శనగలు ఉలవలు, పెసలు వంటి ధాన్యాలను ఏదో ఒక రూపంలో భాగం చేసుకోవాలని సూచించారు.అలాగే సీజనల్‌గా దొరికే పండ్లు,ఆకుకూరలు,కూరగాయలను క్రమం తప్పకుండా ఆహారంగా తీసుకోవాలని,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. కుటుంబంలో నిత్యం మంచి విషయాలు చర్చిస్తూ పిల్లలలో ఆశయ సాధన పట్ల ఆసక్తి పెంచి,వారిని ఉత్తమ



పౌరులుగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన,పోషణ ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ వేడుకల్లో సర్పంచ్ బొలిశెట్టి గంగిరెడ్డి,ఉప సర్పంచ్ వంగరి మాధురి,అసిస్టెంట్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశ్రీ, సూపర్వైజర్ లావణ్య,సెక్రెటరీ వంశీకృష్ణ, ఏఎన్ఎం శ్రీశైల,సీఏ హారిక,అంగన్‌వాడీ టీచర్లు పద్మ,శిరీష,భాగ్య,గర్భిణీలు,బాలింతలు,పిల్లలు గ్రామస్తులు విశేషంగా పాల్గొన్నారు.

ఆన్లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:ప్రతి ఒక్కరు సైబర్ మో సాలా పై జాగ్రత్త ఉండాలీ సైబర్ జాగృకత దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలుఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలపై అవగాహన తప్పనిసరీ అన్నారుఅక్టోబర్ నెల మొదటి బుధవారం సైబర్ జాగృకత దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలపై జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పూష్ యు థింక్ వెరిఫై అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ పాటిస్తూ అనుమానాస్పద కాల్, సందేశం, లింక్ లేదా ఆన్‌లైన్ ఆఫర్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా ఆగి, ఆలోచించి, అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించిన తర్వాతే చర్య తీసుకోవాలని అన్నారు. తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓ టి పి, పిన్, సి వి వి పాస్‌వర్డ్‌లు, యు పి ఐ, పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ



పంచుకోవద్దని,బ్యాంకు అధికారులు, పోలీసుల పేరుతో ఫోన్ చేసే వ్యక్తులను నమ్మి వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలను వెల్లడించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ గోవ్ ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

దుబాయ్‌లో మృతి చెందిన ఆరే లింగం కుటుంబానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి దుబాయ్-షార్జాలో మృతి చెందిన జగిత్యాల పట్టణం 48వ వార్డుకు చెందిన ఆరే లింగం పార్థివ దేహం నేడు స్వగృహానికి చేరుకోగా విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వారి స్వగృహానికి చేరుకుని ఆరే లింగం పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లింగం మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు.ప్రభుత్వం ద్వారా కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, వంజరి సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, రాములు, దాసు, బుచ్చిలింగం తదితరులు పాల్గొన్నారు.ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి దుబాయ్-షార్జాలో మృతి చెందిన జగిత్యాల పట్టణం 48వ వార్డుకు చెందిన ఆరే లింగం పార్థివ దేహం నేడు స్వగృహానికి చేరుకోగా విషయం



తెలుసుకున్న జగిత్యాల

భూవివాదంలో తల్లి, కొడుకుపై కేసు నమోదు

చందుర్తి అక్టోబరు 7: ప్రభాత వార్త

భూవివాదంలో తల్లి, కొడుకుపై కేసునమోదైనట్లు చందుర్తి ఎస్సై రమేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని నర్సింగపూర్ గ్రామానికి చెందిన నెరెళ్ల మల్లేశం ఇదే గ్రామానికి చెందిన నెరెళ్ల శారద వద్ద సర్వే నెంబర్ 337లో 0.07 గుంటలు భూమిని 2022 లో కొనుగోలు చేశాను. కొనుగోలు చేసిన భూమిలో కంపౌడ్ వాల్ పాత పునాదిపై పెట్టుకుంటుండగా, తమకు భూమి వస్తుందని, వెంగళ లత, అతని కుమారుడు మారుతిలు పనులు అడ్డుకుంటూ నెట్టి వేయడమే కాకుండా బూతలు తిట్టాడని మల్లేశం ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

పట్టణంలో పేరుకుపోతున్న చెత్త



.ప్రజలకు తప్పని ఇబ్బందులుఎక్కడ చెత్త అక్కడే..

పట్టించుకోని పారిశుద్ధ్య సిబ్బంది?

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త,

పట్టణంలోని పలు వార్డుల్లో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో రహదారుల వెంట, నివాస ప్రాంతాల సమీపంలో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి.ముఖ్యంగా 9వ వార్డులో చెత్త పేరుకుపోవడంతో కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చెత్త కుప్పల నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను సకాలంలో తరలించకపోవడంతో పారిశుద్ధ్య సమస్య మరింత తీవ్రంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలోని ఇతర వార్డుల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు.అధికారులు వెంటనే స్పందించాలి. 9వ వార్డుతో పాటు చెత్త పేరుకుపోయిన అన్ని ప్రాంతాలను తక్షణమే శుభ్రం చేసి, రోజువారీ చెత్త సేకరణ చేపట్టాలి. చెత్త మళ్లీ పేరుకుపోకుండా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను ఇకపై వాయిదా వేయకుండా వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు స్పష్టంగా కోరుతున్నారు.పారిశుద్ధంలో ప్రజల పాత్ర కూడా కీలకంచెత్త తొలగించడం అధికారుల బాధ్యతే అయినప్పటికీ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల పాత్ర కూడా ఎంతో ముఖ్యం. ప్రజలు ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరు చేసి, నిర్ణీత సమయంలో పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలి. రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా జాగ్రత్తపడాలి.అలాగే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తున్న వారిని చైతన్యపరచడంతో పాటు, సమస్య కనిపించినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.అధికారులు చెత్తను సకాలంలో తొలగించడం, ప్రజలు బాధ్యతగా చెత్తను నిర్వహించడం!!ఈ రెండూ కలిసినప్పుడే పట్టణం పరిశుభ్రంగా ఉంటుంది. అందుకే"నా ఇల్లు మాత్రమే కాదు.. నా వార్డు కూడా పరిశుభ్రంగా ఉండాలి" అనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.